## జిల్లాలోని పిల్లలందరికి నులిపురుగుల నివారణ
# ఆల్బేండజోల్ మాత్రలు అందించాలి

- అధికారుల సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

కరీంనగర్ వార్త

శనివారం 03, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు

## యువత భవిష్యత్తుతో
## డిఫెన్స్ అకాడమీల
# చెలగాటం

కొమ్ము కాస్తున్న అధికార యంత్రాంగం

విద్యార్థుల నుంచి అక్రమ ఫీజుల వసూళ్లు

జాబ్ గ్యారెంటీ పేరుతో అగ్రిమెంట్‌లు

అనుమతి లేకున్నా డిగ్రీ విత్ డిఫెన్స్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని డిపెన్స్ అకాడమీల్లో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. చదువు, ఉద్యోగం పేరిట అమాయక యువతను వంచిస్తున్నారు. జాబ్ గ్యారంటీ పేరుతో అగ్రిమెంట్‌లు చేసుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. మధ్యలో చదువు మానేసినా సర్టిఫికెట్లు ఇచ్చేందుకు భారీ మొత్తంలో దండుకుంటూ విధ్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. ఎటువంటి అనుమతి లేకుండా ఇంటర్మీడియట్‌తో పాటు డిగ్రీ విత్ డిఫెన్స్ అకాడమీ అనే పేర్లతో విద్యాసంస్థలు నడిపిస్తూ విధ్యార్థుల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు. దీనికి తోడు సంబంధిత అధికార యంత్రాంగం సైతం అకాడమీల దోపిడీకి వత్తాసు పలుకుతుండడం అనుమానాలకు తావిస్తోంది.



2వపేజీలో...

## గ్రామాల్లో
# గంజాయి మత్తు..

- నిరోధించడంలో నిఘా విభాగం వైఫల్యం?

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన గంజాయి మత్తు నేడు పల్లె వరకు చేరింది. టీనేజి నుండి మొదలు కాలేజి వరకు మొదట గుట్కా, పాన్ మసాలా, సిగరెట్, మద్యం వంటి వాటిని స్టైల్ ఫ్యాషన్‌గా మొదలు పెట్టిన యువత ప్రమాదకరమైన మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. చదువుకోవాల్సిన వయసులో ఎంతో భవిష్యత్ ఉన్న యువత గంజాయి మత్తుకు బానిసలుగా మారి చేజేతులా ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు లక్ష్యంగా చేసుకుని మత్తుకు బానిసలుగా మార్చుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్తుంటారు వారి పిల్లలను లక్ష్యంగా చేసుకుని మత్తుకు బానిసలుగా మార్చి వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. మత్తుకు బానిసలుగా మారిన యువకులు మత్తు కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. 2లో...



# ఆశ్లీలానికి కేరాఫ్‌గా ట్విటర్

- ట్విటర్ అకౌంట్‌లో గ్రామస్థుల అసభ్య ఫోటోలు
- ట్విటర్ అకౌంట్ ద్వారా ఓ వ్యక్తి నిర్వాహణ
- ఆందోళన చెందుతున్న గ్రామస్థులు
- పరారీలో వ్యక్తి




**కోరుట్ల, ప్రభాతవార్త :** నేటి కంప్యూటర్ యుగంలో సోషల్ మీడియా ద్వారా ప్రపంచ దేశాలు స్పీడ్‌గా ముందుకు సాగుతుంటే.. అంతే స్పీడుగా సోషల్ మీడియాలో ఆశ్లీలం సైతం జోరుగా వ్యాపిస్తుంది. ఇదే కోవలో కోరుట్ల మండలంలోని సంగెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ట్విటర్‌లో ఓ మహిళ పేర అకౌంట్‌ను నిర్వహిస్తూ గ్రామస్థుల అసభ్యకర పోటోలను గత కొంత కాలంగా అప్‌లోడ్ చేస్తున్నాడు. గత వారం రోజుల క్రితం ఈ అకౌంట్‌ను గమనించిన కొందరు గ్రామస్థులు తమ గ్రామానికి చెందిన మహిళల పోటోలు చూసి కంగుతిన్నారు.

వివరాలు 2 లో..

# గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలి



ప్రతినెలా రెండవ శనివారం మిల్లెట్ పుడ్ ఫెస్టివల్‌ను అంగన్‌వాడి కేంద్రాలలో నిర్వహించాలి

తీవ్ర పోషణ లోపంతో ఉన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలి

పోషణ రహిత, ఏనిమిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి...

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ నెలనుంచి ప్రతినెలా రెండవ శనివారం జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలలో స్థానిక ప్రజాప్రతినిధుల బాగస్వామ్యంతో మిల్లెట్ పుడ్ పెస్టివల్‌ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అన్ని లైన్ డిపార్ట్‌మెంట్స్‌తో ఈ నెల ఒకటి నుంచి 30 వరకు చేపట్టనున్న పోషణ అభియాన్ జిల్లా స్థాయి కన్వర్జన్స్ సమావేశం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జరిగింది.

2లో...

# యువత భవిష్యత్తుతో 'ఢిఫెన్స్' అకాడమీల చెలగాటం

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ జిల్లాలోని డిఫెన్స్ అకాడమీలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. ఒక్కో డిఫెన్స్ అకాడమీ ప్రచారానికే సుమారు 50 లక్షల వరకు ఖర్చు పెడుతున్నారంటే ఏ స్థాయిలో వారి విద్యా వ్యాపారం కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు.. అకాడమీలో చేరినప్పటి నుంచి అడ్మిషన్ ఫీజుతో మొదలు పెట్టి బట్టలు, బుక్స్, గ్రౌండ్, షూ ఇలా రకరకాల ఫీజులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇవన్నీ కోర్సు ఫీజు డబ్బులకు అదనమే.. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ప్రభుత్వ ఖజానాకు సైతం గండి కొడుతున్నారు. ఇంటర్ డిఫెన్స్ అకాడమీలో ప్రతి ఏటా సుమారు 600 మంది విద్యార్థులు చేరుతున్నారు. అయితే గత మూడు సంవత్సరాల నుంచి చదువు మధ్యలో మానేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇందులో సుమారు ప్రతి యేటా 150 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేస్తున్నారు. ఆయా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వాలంటే లక్షల్లో దండుకుంటున్నారు. ముందస్తుగా పీఆర్వోలు, దళారుల ద్వారా అన్ని పత్రాలపై సంతకాలు సైతం తీసుకోవడంతో విద్యార్థులు మోసపోతున్నారు. ఈ విషయం చదువు మధ్యలో మానేసిన సమయంలో సర్టిఫికెట్లు అవసరమైనప్పుడే విద్యార్థుల, తల్లిదండ్రులకు అర్థమై తలలు పట్టుకుంటున్నారు. జాబ్ గ్యారంటీ పేరుతో అకాడమీలు అగ్రిమెంట్ ఫీజు కూడా ముందే విద్యార్థుల నుంచి తీసుకుంటున్నారు. జాబ్ గ్యారెంటీకి కూడా అదనపు ఫీజును నిర్ణయిస్తున్నారు. జాబ్ వస్తే ఒక నిర్ణీత ఫీజును చెల్లించాలని, లేకపోతే సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఏదైనా కారణాలతో విద్యార్థులు చదువును మధ్యలో మానేస్తే వారికి సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏళ్ల తరబడి తిప్పించుకుంటున్నారు. పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని.. లేదంటే మీకిష్టమున్న చోట చెప్పుకోవాలంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు. సౌకర్యంగా లేకపోవడంతో ఇతర కళాశాలలో వెళ్లి చదువుకుందామని భావించిన విద్యార్థులకు ఇదే పరిస్థితి ఎదురవుతోంది. డిగ్రీ ఢిఫెన్స్ పేరు మీద అడ్మిషన్లు చేస్తూ లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఆయా కళాశాలలు ఇంటర్మీడియట్ నుంచే డిఫెన్స్ అకాడమీలు అనుమతులు లేకున్నా నడిపిస్తున్నారు. దీనికి తోడు డిగ్రీ విత్ డిఫెన్స్‌లంటూ మరో అవతారమెత్తారు. అసలు శాతవాహన యూనివర్సిటీ నుంచి కానీ మరే ఇతర యూనివర్సిటీ నుంచి అనుబంధం లేకుండా డిగ్రీ డిఫెన్స్ కోర్సులు ఎలా నడిపిస్తున్నారో అర్థం కావడం లేదు. జిల్లా కేంద్రంలో అనుమతులు లేని డిగ్రీ విత్ డిఫెన్స్ అకాడమీలు నడుస్తున్నాయంటే అధికారులు ఎంత చోద్యం చూస్తున్నారో స్పష్టమవుతోంది.

**రాజకీయ అండదండలు!**

జిల్లా కేంద్రానికి సమీపంలో అక్రమ దందాలుగా నడిపిస్తున్న డిఫెన్స్ అకాడమీలు రాజకీయ అండదండలున్నాయని చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రశ్నించిన విద్యార్థులను సైతం బెదిరింపులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రజాప్రతినిధులతో దిగిన ఫోటోలను ప్రదర్శిస్తూ బహిరంగంగంగానే మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసులను సైతం మభ్యపెడుతున్నారు. గతంలో కేసులను సైతం తప్పించుకున్నారు. అసలు వారెవరో తెలియనది ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. కరీంనగర్‌కు సమీపంలోని జగిత్యాల దారిలో గల ఓ డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం బహిరంగంగానే డిగ్రీ విత్ డిఫెన్స్ అకాడమీ ఉందని, దానికి ఒక్కో విద్యార్థికి, ఒక్కో సంవత్సరానికి గాను లక్ష రూపాయల పైనే అవుతుందని ప్రచారం నిర్వహించుకుంటుంది. అనుమతులు లేకున్నా యూనివర్సిటీ అధికారులు సైతం కన్నెత్తి చూడడం లేదు. దేశ సేవ చేయాలనుకునే పేద, మధ్య తరగతి నిరుద్యోగ యువతను అందిన కాడికి దోచుకుంటున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు.. జిల్లా నుంచి దేశ సేవ చేసే వారిని చూసే భాగ్యం లేదా?....

**యూనివర్సిటీకి అనుబంధం కాదు**

డాక్టర్ సంకసాల మల్లేషం, విసి, శాతవాహన యూనివర్సిటీ

ప్రైవేట్ డిఫెన్స్ అకాడమీలకు డిగ్రీ అనుబంధంగా శాతవాహన యూనివర్సిటీకి ఎటువంటి సంబంధం లేదు. మాకు అటువంటి సమాచారం కూడా లేదు. దృష్టికి వస్తే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.. డిగ్రీ విత్ డిఫెన్స్ అకాడమీలకు ఎటువంటి అనుమతులు లేవు.

# గ్రామాల్లో గంజాయి మత్తు....

మొదటి పేజీ తరువాయి

వినాయక నవరాత్రి ఉత్సవాలలో యువత గంజాయి మత్తుకు ఎక్కువగా బానిసలుగా మారే అవకాశాలున్నాయి. ఉత్సవాల సందర్భంగా యువత రాత్రుళ్ళు బయట తిరుగుతు మత్తుకు ఆకర్షితులు అయ్యే అస్కారం ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా చాపకింద నీరులా సాగుతుంది. పోలీసులు సైతం గంజాయి అక్రమ రవాణా పెద్దగా పట్టించుకోకపోవడంతో యువత పెడతోవ పడుతుంది. గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో తెలియక వాహనాలను ఇష్టారీతిగా నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు.

**తల్లిదండ్రులే కారణం...**

యువత మత్తుకు బానిసలుగా మారడానికి ముఖ్య కారణం తల్లిదండ్రులే, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించకపోవడం, అతి గారాబం, అడిగినంత ఇవ్వడం కనీసం ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారాని అని అడగకపోవడంతో యువత చెడు మార్గాలకు ఆకర్షితులై మత్తుకు బానిసలుగా అవుతున్నారు.

**నిరోధించడంలో నిఘా విభాగం వైఫల్యం...?**

గంజాయి అక్రమ రవాణా నిరోధించడంలో పోలీసులు విఫలమవ ుతున్నారు. మత్తుకు బానిసైన యువకులు అదే మత్తు కోసం విక్రయదారులుగా మారి దొరికిపోతున్నారు. కానీ అసలు సూత్రధారులు మాత్రం మరొకరిని ఎంచుకుని తమ వ్యాపారాన్ని యధావిధంగా కొనసాగిస్తున్నారు. ఇకనైనా పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మత్తుకు బానిసలైన యువతను గుర్తించి, వారితోపాటు వారి తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలాగే నిఘా విభాగ వ్యవస్థను పటిష్టం చేసి చాపకింద నీరులా సాగుతున్న మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆశ్లీలానికి కేరాఫ్‌గా ట్విటర్

మొదటి పేజీ తరువాయి

ఈ అకౌంట్‌ను ఎవరు నిర్వహిస్తున్నారని ఆ ఫోటోల స్థలాలను చూసి ఆరా తీయగా గ్రామంలోనే ఓ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడని గుర్తించారు. మంచినీరుకు వచ్చే మహిళలతో పాటూ ఇంటింటికి నీరు అందించే క్రమంలో సెల్‌ఫోన్ ద్వారా రహస్యంగా మహిళల ఫోటోలు తీసి అకౌంట్ ద్వారా ట్విటర్‌లో పోస్టు చేసినట్లు తెలుస్తుంది. విషయం తెలిసిన గ్రామస్థులు స్థానిక పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలిసిన ఆ వ్యక్తి అప్పటికే పరారీలో ఉన్నట్లు సమాచారం. అంతే కాకుండా గ్రామంలో జరిగిన పలు శుభాకార్యాల్లో సైతం మహిళల ఫోటోలు తీసి అకౌంట్‌లో అప్‌లోడ్ చేయడం సైతం చర్చనీయాంశమైంది. ఇంతా జరుగుతున్న ఆ వ్యక్తి ఆ అకౌంట్ డిఆకి ్టవేషన్ చేయకపోవడంతో ఆనోట ఈ నోట కోరుట్ల పట్టణమంతా వ్యాపించింది. జనవరి 2022లో ఈ అకౌంట్ ఓపెన్ చేయగా




జనవరి 3వ తేదిన మొదటి ఫోటో అప్‌లోడ్ చేసి ఇప్పటి వరకు సుమారు 50మంది మహిళల ఫోటోలు అప్‌లోడ్ చేశారు. అకౌంట్‌లో అప్‌లోడ్ చేసిన ఫోటోల్లో ఉన్న మహిళలు తీవ్ర మనస్థానికి గురై ఆ వ్యక్తి పట్ల ఆగ్రహ ం వ్యక్తం చేస్తున్నారు. గత 6నెలల నుండి ఈ తంతు జరుగుతున్నా గ్రామస్థులు గుర్తించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ పోలీసు అధికారులు వెంటనే స్పందించి ఈ అకౌంట్‌ను బ్లాక్ చేస్తే తమ మహిళల భద్రతకు భంగం వాటిల్లకుండా ఉంటుందని గ్రామస్థులు కోరుతున్నారు.

# జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

**ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో సిఇఓ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 జనవరి ఒకటి నుండి 2004 డిసెంబర్ 31 రకు జన్మించిన పిల్లల వివరాలను స్థానిక పంచాయతీలు, మున్సిపాల్టీల నుంచి సేకరించి వారిని నూతన ఓటరుగా నమోదు చేయాలనీ, అదే విధంగా గత సంవత్సర కాలంలో మరణించిన వారి వివరాలను పంచాయతీ, మున్సిపాల్టీ నుండి సేకరించాలని సూచించారు. పంచాయతీలు, మున్సిపాల్టీల నుండి వచ్చిన జాబితాను బూత్‌స్థాయి అధికారుల పరిధి నిర్దేశించి బాధ్యతలు అప్పగించాలని, నూతన ఓటరు నమోదు, మరణించిన వారిని తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలతో బూత్‌లెవెల్ స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, సెప్టెంబర్ 5 నుండి 9వరకు సదరు సమావేశాలు ప్రారంభించాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో చదువుతున్న 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 19 నుండి సెప్టెంబర్ 24 వరకు జిల్లాలో ఉన్న ఆసుపత్రులలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్ఓ శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, డీఆర్డీవో విద్యాచందన, డిపిఓ హరిప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలలో ఏర్పాటు చేసే మిల్లెట్ ఫుడ్ పెస్టివల్‌కు పంచాయితీ కార్యదర్శులు సహకరించేలా తగు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయితీ అధికారి రవీందర్‌ను ఆదేశించారు. జిల్లాలోని 587 అంగన్‌వాడి కేంద్రాలలో నమోదైన 36 వేల మంది పిల్లలను స్క్రీనింగ్ పరీక్షలు ఈ నెల 7వ తేదిలోగా పూర్తి చేయలన్నారు. ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువులు తీసి తద్వారా పోషణ లోపం, తీవ్ర పోషణ లోపంతో బాదపడుతున్న పిల్లలను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయలన్నారు. వీరితో పాటు కెజిబివిలు, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటి రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్‌లు, ఇంటర్, హైస్కూల్ విద్యార్థులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు చేయాలని అందుకు అవసరమైన ఎక్సర్సైజ్ వైద్య ఆరోగ్య శాఖ వెంటనే ప్రారంబించాలని అన్నారున. సివియర్ ఎనిమిక్‌తో బాదపడుతున్న వారిని గుర్తించి జిల్లా ఆసుప్రతి, వేములవాడ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్సలు అందించాలన్నారు. పోషణ మాసం కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు పట్టణ, గ్రామీణ స్వయం సహాయక సంఘాల సభ్యులను బాగస్వామ్యం చేయలన్నారు. పోషన మాసం పూర్తయ్యేలోగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలలో, స్కూల్లో న్యూట్రి గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేయలన్నారు. అందుకు అవసరమయ్యే మొక్కలు, విత్తనాలు పంచాయితీ కార్యదర్శులు సమకూర్చలన్నారు. పోషణ లోపం, తీవ్ర పోషణ లోపంతో బాదపడుతున్న వారిని గుర్తించి అదనపు పోషకాహారం అందించడంతో పాటు వైద్య శాఖ సిబ్బంది సమన్వయంతో వైద్య పరీక్షలు చేపట్టి పిల్లలు సాదారణ స్తితికి వచ్చే విదంగా కృషి చేయాలని కలెక్టర్ పెర్కోన్నారు. అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని పోషణలోప రహిత, ఏనిమిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, డిఆర్‌డిఓ గౌతంరెడ్డి, డిపిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సిడిపిఓ ఎల్లయ్య, అలఖ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలోని పిల్లలందరికి నులిపురుగుల నివారణ ఆల్బేండజోల్ మాత్రలు అందించాలి



## – అధికారుల సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లాలో ఈ నెల 15, 22 తేదిల్లో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి అంగన్‌వాడి కేంద్రం, పాఠశాలలు, జూనియర్ కళాశాలలల్లో ఒకటి నుంచి 19 సంవత్సరాలు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మోతాదుననుసరించి వయస్సును చూసి అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీపై సంబందిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోని సిబ్బందితో సమావేశాలు నిర్వహించి కార్యచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ఈ నెల 15,22 తేదిల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మాత్రలు పంపిణీ చేసే బాద్యత ఆయా ప్రధానోపాద్యాయులు, ప్రిన్సిపాల్‌లదేని కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్‌వాడి కేంద్రాలలోని పిల్లలకు మాత్రలు పంపిణీ చేసేలా ఐసిడిఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత, నీరసం, కడుపునొప్పి కలగడమే కాకుండ విద్యార్థులు చదువులో వెనుకబడి పోయే అవకాశం ఉందన్నారు. నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు జాతీయ నులిపురుగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. నులిపురుగుల్లో ప్రదానంగా ఏలికపాములు, నులిపురుగులు, కొంకి పురుగులు అనే మూడు రకాల వలన ఎక్కువగా రక్తహీనతకు గురవుతారని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో పిల్లలు వారి తల్లిదండ్రులకు అవగాహనక కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబందిత శాఖలు కోరిన ఇండెంట్ మేరకు ఆల్బేండజోల్ మాత్రలను సేకరించి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైదా్యదికారి డాక్టర్ సుమాన్ మోహన్ రావు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, డిఆర్‌డిఓ గౌతంరెడ్డి, డిపిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సిడిపిఓ అలేఖ్య పటేల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులందరికి ఆసరా పెన్షన్లు అందించాలి

**- నియోజకవర్గంలో 2000 మందికి రాని పెన్షన్లు**
**- ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పెన్షన్లలో ఇంకా అర్హులైన 2వేల మందికి పెన్షన్లు మంజూరు కాలేదని వీరికి తిరిగి ఆన్‌లైన్లలో నమోదు చేసుకోవటానికి రెండు జిల్లాల కలెక్టర్లు అవకాశం కల్పించాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరారు. శుక్రవారం ఆయన పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లకు ఈమేరకు లేఖ రాశారు. మంథని నియోజక వర్గంలో మూడు సంవత్సరాల తరువాత మంథని మున్సిపాలిటీతో పాటు 9మండలాలకు దాదాపు 8,745మంది లబ్ది దారులకు ఆసరా పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 2వేల మంది అర్హత కల్గిన వారు మిగిలిపోయారని వారికి కూడ త్వరలోనే వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలన్నారు. అదేవిధంగా నియోజక వర్గంలోని విక లాంగులకు సదరంలో తప్పు బడిన వారిటిని సవరించి సదరం లేని వారికి సదరం క్యాంపులు నిర్వహించి సదరం సర్టిఫికేట్లు ఇప్పించి వారికి ఆసరా పెన్షన్ ఇప్పించాల న్నారు. కాగా మంథని మున్సి పాలిటీతో పాటు రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్ మండలాల్లో ఆసరా పెన్షన్ కోసం, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ తదితర పెన్షన్ల కోసం ఆన్‌లైన్లలో నమోదు చేసుకున్న దాదాపు 1,200 మంది కిపైగా పెన్షన్లు మంజూరు కాలేదని ఆయన



పేర్కొన్నారు. పెన్షన్లు మంజూరుకాని అర్హులైన లబ్దిదారులకు తిరిగి ఆన్‌లైన్లో నమోదుచేసుకునే అవకాశం కల్పించా లని ఆయన కోరారు. అదేవిధంగా జయశంకర్‌భూపాలపల్లి జిల్లాలో కాటారం మండలంలో 1,075, మల్హర్ మండలంలో 781, మహాదే వపూర్ లో 819, మహాముత్తారంలో 715, పలిమెలలో 208 పెన్షన్ల మంజూరై య్యాయని ఆయన తెలిపారు. ఇంకా 800మంది ఆన్‌లైన్లో నమోదు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు కాలేదని వీరికి తిరిగి నమోదు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్లలో నమోదు జరగకటం లేదని మండల అభివృద్ధి అధికారి ద్వార ధరఖాస్తులు తీసుకు నేవిధంగా చూడాలని ఆయన రెండు జిల్లాల కలెక్టర్లను కోంతారు.

## పవన్ కళ్యాణ్ ఫోటో గీసి అభిమానం చాటుకున్న శంకర్

కోరుట్ల, ప్రభాతవార్త



సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పట్టణానికి చెందిన ద్యావనపల్లి శంకర్ కలర్ పెన్సిల్స్ ద్వారా పవన్ కళ్యాణ్ ఫోటో గీసి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా అభిమానుల కోరిక మేరకు ఈ చిత్రపటాన్ని గీసినట్లు తెలిపారు.

## ఏఎల్‌పి మాస్టర్ స్విమింగ్ పూల్ నిర్వహణకు విధుల

**అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం తెరుచుకొని స్విమింగ్ పూల్**

రామగిరి-ప్రభాతవార్త



అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో కార్మికుని మాస్టర్ ఆ తర్వాత రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని స్విమింగ్ పూల్ నిర్వహణకు విధుల కేటాయింపు అయ్యినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో రోజు సమయంకు తెరుచుకొని స్విమింగ్ పూల్ దీంతో నిత్యం కార్మికులు, వారి కుటుంబాల సభ్యులు, ఇతరులు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో గల స్విమింగ్ పూల్ గత వేసవి కాలంలోనే మెటంటనెన్స్ సమస్యలు తాలేత్తాయని 15 రోజులపై మూతపడింది. దీంతో ఆ సమయంలో స్కూల్లకి సెలవులు కావడంతో ఇంట్లో ఉండే పిల్లలు చాల ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా వేసవి కాలంలో సెలవుల్లో ఈత నేర్చుకోవడంకు వచ్చేవారు. సరదగా ఈత కొట్టడంకు వచ్చేవారు 15 రోజుల పాటు ఇబ్బందులు పాడ్డారు. అలా 15రోజులు గడిచాయి. మళ్ళీ వ్యవహారం చూస్తే ఇప్పుడు మొదటికి వచ్చినట్లుగా ఉంది. గత కొద్ది రోజులుగా నిత్యం స్విమింగ్ పూల్ సమయంకు ఓపెన్ చేయ్యకపోవడంతో పాటు పూల్ మెయింటనెన్స్ బాయ్ పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఏఎల్‌పి గనిలో మాస్టర్ పడిన కార్మికున్ని ఈ పూల్ నిర్వహణకు కేటాయించడంతో పాటు అతనికి ఇద్దరు హెల్పర్లును కేటాయించిన్నప్పటికీ, ఆ ఏఎల్‌పి గనిలో మాస్టర్ పడిన కార్మికుడు పూల్ సమయంకు ఓపెన్ చేయ్యకపోవడం, చేసిన సమయంలో అక్కడా లేకుండా అతనికి ఇద్దరు హెల్పర్లుతో పర్యవేక్షణ చేయ్యడంతో తదితర సమస్యలతో ఈ పూల్ రోజు ఓపెన్ కాకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాల సభ్యులు, ఆర్జీ3లోని సంబంధింత అధికారులు స్పందించి నిత్యం ఉండేలా నిర్వహణ చూసుకునే వ్యక్తిని నియమించి అందుబాటులోకి తీసుకువస్తారో చూడాలి. అదే విధంగా ఇన్ని రోజులుగా పూల్ వ్యవహారం జరుగుతున్న గెలిచిన గుర్తింపు సంఘం నాయకులు ఏం చేస్తున్నారని అధికారులు చేసే మర్యదల్లో మునిగి తెలుతున్నారా అని విమర్శలు గుంప్పుంటున్నాయి. ఈ క్రమంలో గుర్తింపు సంఘం నాయకులు స్పందించి పూల్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద పెడుతారో లేకా మాకెంటీ ఎన్నికలు వచ్చినప్పుడు చూద్దాంలే అనుకుంటారో వేచి చూడాలి.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామాల వరద కాల్వ వెంబడి పంటలు పండిస్తున్న రైతులకు సాగునీరు అందించడం కొరకు విద్యుత్ శాఖ వరకు 100హెచ్‌పీ ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి 100హెచ్‌పీ ట్రాన్స్‌ఫార్మర్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేస్తు ప్రత్యేక చొరువ తీసుకొని మంజూరుకు కృషి చేసిన ఎమ్మెలే య రమేష్‌బాబు, లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్యలకు సిరికొండ గ్రామ ప్రజలు, రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నాంపల్లి లింబాద్రి, సిరికొండ ఎంపీటీసీ దొప్పాల హైమవతిజలేందర్, కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, సిరికొండ విండో చైర్మెన్ చుక్క దేవరాజం, తెరాస పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, గుంట మహేష్, గట్ల మహేష్, అల్గోట ప్రమోద్, దేశవేని నర్సయ్య, గంగరాజం, నరేష్, మహేష్, చిన్న భూమారెడ్డి, ప్రసాద్, ఏఈ జమీల్‌పాషా, పలువురు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



ఆర్‌ఎఫ్‌సీఎల్ మృతుడు హరీష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వమే 50లక్షల ఎక్స్ గ్రేషియా అందించి తన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రామగుండం ఎరువుల కర్మాగార ఆర్‌ఎఫ్‌సీఎల్ ఉద్యోగం పేరిట మోసపోయి ఆత్మహత్య చేసుకొని చనిపోయిన ముంజ హరీష్ గౌడ్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాల్వల శ్రీనివాస్, జిల్లా మహిళా కన్వీనర్ స్వప్న, బొంకురి సాగర్,బొంకూరి అన్వేష్,రియాజ్,రంజిత్,వెంకటేష్,సతీష్,సతూరి అనిల్, తాండ్ర అంజన్న,సాగర్, కాంపల్లి బాబు, రాహుల్, బివిఎఫ్ టీం,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో భారీ చేరికలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటినుండి క్షేత్రస్తాయిలో విస్తృతంగా పర్యటిస్తున్న బిజెపి నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి నాయకత్వంపైన నమ్మకంతో గురువారం రాత్రి మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన దాదాపు 100మంది వరకు మహిళలు, యువకులు బిజెపి పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర నాయకుడు చందుపల్లి సునిల్‌రెడ్డి బిజెపి కండువాకపి ్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో చేరుతున్నవారందరు ప్రధాని మోదీ పాలన నచ్చి పార్టీలో చేరుతున్నారని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కరోనా విపత్తు సమయంలో ప్రతి ఒక్కరికి టీకాలు ఇచ్చి అండగా బిజెపి ప్రభుత్వం నిలిచిందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రం వాటా ఉందన్నారు. రాష్టంలో ఆయుష్మాన్ భారత్ అవాస్ యోజన పథకాలు పేద ప్రజలకు అందకుండా కెసిఆర్ అడ్డుపడుతున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, సీనియర్ నాయకులు చిలువేరి సతీష్,రేపాక మల్లయ్య, నారమల్ల విజజయ్,, ఇందారపు రాజశేఖర్, శనిగరం శ్రీకాంత్, ఆరెపల్లి లింగయ్య,యువనాయకులు గీట్ల సమర, రిత్విక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిర్లా స్కూల్ విధ్యార్థుల క్షేత్ర పర్యటన

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



విధ్యార్థుల్లో సర్వతోముఖాభివృద్ది పెంపొందించేలా తరగతి గది బోధనతో పాటు వారికి ప్రత్యక్ష అనుభవాలను కలిగించాలని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ బబిత విశ్వనాథన్ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విధ్యార్థులు నగర శివారులోని గాంధీ చేత కాగిత పరిశ్రమకు క్షేత్ర పర్యటన చేసి ప్రత్యక్ష అనుభాలను తెలుసుకున్నారు., కాటన్ బట్టల ముక్కలు, కాగితపు వ్యర్థాలను పునర్వినియోగపడే పేపర్‌గా ఎలా తయారు చేస్తారో తెలుసుకున్నారు. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ రఘునందర్‌రావు విధ్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విధ్యార్థులు తదితరులున్నారు.

## కళాశాలల్లో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయండి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి ప్రేమ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మంథని మండలంలోని కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని ప్రారంభించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో మండల విధ్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి ప్రేమ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న బోజన పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. వసతి గృహాల్లో నాణ్యతలేని నిత్యావసర వస్తువులను ఉపయోగిస్తూ విధ్యార్థుల జీవితాలతో చెలగాటం తగదన్నారు. ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న బోజన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, విధ్యార్థి నాయకుడు సాయికిరణ్ తదితరులున్నారు.

## రాహుల్ జోడో యాత్రకు కల్వచర్ల యువతి

<u>రామగిరి-ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పట్టిన జోడో యాత్రలో 150 రోజుల పాటు పాల్గొన్నడంకు రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన యువతి బూస అనులేఖ ఎంపికైంది. వివరాల్లోకి వేళ్ళితే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ నెల 7 నుంచి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 150 రోజుల పాటు 12 రాష్ట్రాలో రోజుకు 23 కిలో మీటర్లుతో మొత్తం 35 వేల కిలో మీటర్లు చేప్పట్టనున్నా భారత్ జోడో యాత్రలో పాల్గోనడంకు పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన బూస అనులేఖ (ఎన్ఎస్‌యూ) యువతి ఎంపికైంది. ఈ సందర్భంగా కల్వచర్ల కాంగ్రెస్ గ్రామా శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్యతో గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు అమెకు శుభాకాంక్షలను తెలిపారు.

## మంత్రి హరీష్ రావును కలిసిన సర్పంచ్

<u>ప్రభాత వార్త ఇల్లంతకుంట</u>



ఇల్లంతకుంట మడలం తెనుగువారిపల్లి సర్పంచ్ అనసూర్య చంద్రరెడ్డి వైద్య ఆరోగ్య శాక మంత్రి హరీష్ రావును హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి సిద్దిపేట నియెజకవర్గం రంగాయపల్లి గ్రామం నుండి తెనువారిపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు గురించి వినతి పత్రం ఇవ్వగా మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేయించి రోడ్డు పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. తెనుగువారిపల్లి గ్రామం మెల్లచేరువులో చేపట్టిన శ్రీ శారద దేవి గుడి నార్మాణం ఆగిపోయిన విషయం సర్పంచ్ మంత్రి హరీష్ రావుకు తెలుపగా. రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి నిధులు మంజూరు చేయించి గుడి నిర్మాణం పూర్తి చేయిస్తానని మంత్రి హమీ ఇచ్చారు.

## లక్ష్మి జిరాక్స్ స్టేషనరీ షాప్ ప్రారంభించిన వైస్ ఎం.పి.పి

<u>ప్రభాత వార్త ఇల్లంతకుంట</u>



ఇల్లంతకుంట మండలకేంద్రంలోని వల్లంపట్ల గ్రామనికి చెందిన మొగ్గం రాజయ్యా. ఎర్ర బాబు తాసిల్దార్ కార్యాలయ్యం దగ్గర లో ఏర్పాటు చేసిన లక్ష్మి జిరక్స్. స్టేషనరీ షాప్ ను వల్లంపట్ల సర్పంచ్ కెతిరెడ్డి అనసూయ వెంకట నర్సింహారెడ్డి. ఎంపీటీసీ నాయిని స్రవంతి రమేష్ గౌడ్ మండల వైస్ ఎం.పి.పి సుదగోని శ్రీనాథ్ గౌడ్ కలిసి ప్రారంభించరు ఈ కార్యక్రమంలో వంతడుపుల మాజి సర్పంచ్ గాజుల రాములు. వి.ఆర్ ఓ. సింగారెడ్డి. కిషన్. ప్రమోద్ ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>



మండలంలోని రాంబద్రునిపల్లి గ్రామంలో శుక్రవారం టీఎస్ ఎల్‌డి ఏ పశుగణాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో గేదేలు, ఆవులు, దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసారు. దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి విక్రమ్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ జలపతి రావు, వెటర్నరి ఆసిస్టెంట్ సంతోష్, గోపాల మిత్రులు జానీ పాష, శంకరయ్య, నర్సయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కారా ్యయంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు, రైతుల హృదయాల్లో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడు వైఎస్సార్‌యని కొనియాడారు. మండలాధ్యక్షుడు రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణప్రసాద్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, నాయకులు గంగాధరి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

**కథలాపూర్ :** ప్రజలు, రైతుల హృదయాల్లో నిలిచిన జననేత ప్రియతమ నాయకుడు మహానేత



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని, కాంగ్రెస్ హయంలో అర్హులకు 15రోజుల్లో పెన్షన్ వచ్చేవన్నారు. మూడు సంవత్స రాలుగా పెన్షన్ ఇవ్వనందుకు మూడు సంవత్సరాలుగా అర్హులైన వారికి రేషన్ కార్డ్స్ ఇవ్వనందున ఆరోగ్యశ్రీ అర్హులకు వర్తించనందుకని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. అజీం, కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు అల్లకొండ లింగాగౌడ్, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, జిలా ్ల కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి, తిపిరెడ్డి అనంతరెడ్డి,



సత్యనారాయణ, నాయకులు శంకర్, రవి, సంతోష్, శ్రీనివాస్, సత్యనారాయణ, పోచయ్య, మొయినొద్దీన్, రాములు, సురేష్, శ్రీహరి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతి

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>



మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్వ ర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన సేవలను స్మరించుకొన్నారు. ఆరోగ్య శ్రీ, 108, 104, రైతు రుణమాఫీ, ఇంధిరమ్మ ఇండ్లు, ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయ భాస్కర్, నాయకులు ఆకుల విష్ణు, పురుషోత్తం, అనీల్‌గౌడ్, ఒరుగంటి కిషన్ రావు, పటేల్ సత్యనారయణ రెడ్డి, తోట మల్లేశం, సుంకరి రవి, రాచకొండ రాజశేఖర్, కొండ రామగౌడ్, మల్యాల ఎల్లయ్య, పుప్పాల తిరుపతి, శ్రీనునాయక్, బొమ్మగోని జితేంధర్ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>



చొప్పదండి మండల ఎంపిపి అద్యక్షతన ప్రభుత్వం తిరిగి విదుల్లోకి తీసుకున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్‌లను తిరిగి విధుల్లోకి తీసుకున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మండల ఉపాధి హామీ పథకం అమలులో అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉండే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు కృషి చేయాలని అన్నారు. సంబందిత గ్రామ పంచాయితీలకు ఇచ్చినటువంటి లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిఓ రాజగోపాల్ రెడ్డి, ఏపిఓ రాజు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గోన్నారు.

# ప్రజల గోసలను తీర్చడమే బీజేపీ భరోసా యాత్ర

**-ఉప ఎన్నికలు వస్తేనే కేసీఆర్‌కు నియోజకవర్గాల అభివృద్ధి గుర్తుకు వస్తుందా...?**

**-మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వేశ్వర్‌రెడ్డి**

<u>మానకొండూర్, ప్రభాతవార్త:</u>

ప్రజల గోసలను తీర్చడమే లక్ష్యంగా బీజేపీ భరోసాయాత్ర చేపట్టిందని మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మానకొండూర్‌లో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మానకొండూర్ చెరువుకట్ట వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి అనంతరం బైకు ర్యాలీ యాత్రను ప్రారభించారు. మండలంలోని శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్‌వెల్ది, లక్ష్మీపూర్, వెగురుపల్లి, ఊటూర్, పచ్చునూర్, మద్దికుంట, పోచంపల్లి, కెల్లెడు, రంగపేట గ్రామాల వరకు యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బీజేపీ జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ



నేత మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 8ఏళ్ల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిందేమి లేక ముఖం చూపెట్టుకోలేక, తెలంగాణలో తిరగలేక పక్క రాష్ట్రాల్లో తిరుగుతున్నాడని ఎద్దేవ చేశారు. టీఆర్ఎస్ పార్టీ అంటేనే తండ్రి కొడుకుల పార్టీ, కుటుంబ పార్టీ అని ఇతరులకు ఆపార్టీలో స్వేచ్ఛ లేదన్నారు. రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలో తమ ప్రాంతంలో అభివృద్ధి జరగడం లేదని అనుకుంటే, కేసీఆర్‌కు సెంటిమెంట్ జిల్లా అయిన కరీంనగర్ జిల్లా అభివృద్ధి పరిస్థితి కూడా అలాగే ఉండడం విచిత్రంగా ఉందన్నారు. తెలంగాణ సంపదను నియోజకవర్గాల అభివృద్ధికి ఖర్చు చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుంది...? కేవలం కుటుంబ సభ్యుల నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకుంటే సరిపోతుంగా...? ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల ఖర్చు పెట్టి సాధించింది ఏమిటో..? కేసీఆర్ ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 4లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని, ఉద్యోగులకు సరిగా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉందని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యంగా మానకొండూర్‌లోని హెడ్ క్వార్టర్ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ రెండుమార్లు గెలిచి కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎందుకు కొట్లాడడం లేదన్నారు. మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. ఎల్‌ఎండి ముంపు గ్రామం శ్రీనివాస్‌నగర్ ప్రజానికానికి ఇంతవరకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం దారుణ మన్నారు. మానకొండూర్‌లో కాషాయ జెండా ఎగురవేయడమే బీజేపీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న, ఓరెం జయచందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, మాడ వెంకట్‌రెడ్డి, సాయిని మల్లేశం, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, ప్రవీణ్, మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

భగవాన్ శ్రీబలరామ జయంతి సందర్భంగా మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో శుక్రవారం జెండా ఆవిష్కరణ చేసి రైతు దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగం నుండి పశువులు దూరమవుతున్న తరుణంలో పశుపోషణ చేస్తున్న సారా మోహన్‌రెడ్డికి రైతులకు సరైన సమయంలో సేవలు సేవలు అందిస్తున్న విద్యుత్ సిబ్బంది జెఎల్ఎం ఈర రాజేష్‌కి రైతుల సమక్షంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డబ్బా రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎగుమతులు దిగుమతుల విషయంలో స్పష్టత తీసుకరావాల్సిన అవసరం ఉంది.



వ్యవసాయ శాఖ, వాణిజ్య శాఖ సమన్వయంతో పని చేయాల్సి ఉందన్నారు. ఎంఎస్‌పి చట్ట బద్ధం కావడానికి గానూ రైతుల యొక్క ఉత్పత్తులను 365 రోజులు సేకరించడానికి మార్కెట్లను నిరంతరం నడిపించాలన్నారు. దిగుమతి చేసే ఉత్పత్తులపై కూడా దిగుమతి సుంకం తగ్గించకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయడం లేదని దీని వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం లభించకుండా పోయిందని ఈ సంవత్సరం అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తగు పరిహారం చెల్లించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సిఎం లక్ష రూ.ల కంటే ఋణమాఫీ హామీ ఇచ్చి 25వేల కంటే తక్కువగా ఉన్న రైతులకు మాఫీ చేశారాని అందరికి కూడా ఋణమాఫీ సోమ్ము జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురకంటి పెద్ద అంజయ్య, ఏనుగు నర్సయ్య, పిడుగు మోహన్, ఏనుగు రమేష్, జైడి రమేష్, శంకర్, రైతులు పాల్గొన్నారు.

## బిజేపి ఆద్వర్యంలో ఉచితగ్యాస్ సిలెండర్‌ల పంపిణి

కొడిమ్యాల ప్రభాతవార్త:




మండల పరిధిలోని శనివారంపేట గ్రామంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా దుర్గా గ్యాస్ ఏజెన్సీ ఆద్వర్యంలో పేదలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణి చేశారు. ఈ కార్యక్ర మంలో భారతీయ జనతాపార్టీ మండల దళిత మోర్చా అద్యక్షులు బండారి నరేష్ పాల్గోన్నారు.

## పోడు భూములకు హక్కులు కల్పించాలి

వీర్నపల్లి, ప్రభాతవార్తః



పోడు భూములకు హక్కులు కల్పించాలని కోరుతూ దళిత, గిరిజన, బహుజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. వీర్నపల్లి రెండు వరసల రహదారిపై బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేఖ నినాదాలతో హోరెత్తించారు. జనశక్తిలో లొంగిపోయిన గోగుల రమేష్ పత్తిపంటను ఫారెస్టు అధికారులు ధ్వంసం చేయడం అమానవీయమని అన్నారు. పాడైపోయిన పత్తి పంటను వివిధ పార్టీ నాయకులతో కలిసి చూశారు. పంటను పాడు చేసిన సిబ్బంది, అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అడవిపదిరలో పోడు రైతులపై వేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణ్‌కుమార్, బసపా కానిస్టన్సి ఇంఛార్జి కొమురయ్య, జింక పోచయ్య, జాలపల్లి మనోజ్‌కుమార్, పర్మాల మల్లేశం, ప్రకాష్‌నాయక్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా అమ్మితే కఠిన చర్యలు

వీర్నపల్లి, ప్రభాతవార్తః



నిషేదిత గుడుంబా అమ్మకం, రవాణ చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఎక్సైజ్ సీఐ ఎంపీఆర్ చంద్రశేఖర్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ తఫజుల్‌హుస్సేన్ ఎదుట గర్జనపల్లికి చెందిన నారాయణను బైండోవర్ చేశామన్నారు. మత్తు పదార్థాలు, నిషేదిత బెల్లం, పటికి రవాణపై నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజేందర్, సిబ్బంది రాజేందర్, మల్లేశ్, శ్రీనివాస్, రాజు, సుజాత, దివ్యపాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

చొప్పదండి ప్రభాతవార్త:



రైతు పక్షపాతి, మహనీయులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్‌టిఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పరిపాలన కాలం రామ రాజ్యాన్ని తలపించిందని ఆయన ఎన్నో రకాల ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్ర ప్రజలకు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని ఆర్థికంగా వెనుకబడి ఉన్నత చదువులకు దూరంగా ఉన్న విద్యార్థులను ఫీజ్ రియాంబర్స్ పథకంప్రవెశపెట్టి ఎందరినో ఉన్నతంగా ఎదిగేలా చేయూతనందించిన మహనీయుడని అన్నారు. అధికారంలోకి రాగనే రైతులకు ఉచిత విద్యుత్ ఫైలు పైన మొదటి సంతకం చేసి, లక్ష రూపాయల వరకు గల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి తను ఎప్పటికి రైతు పక్షపాతినని ఋజువు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మెన్ పురం రాజేశం, కౌన్సిలర్ పెరుమాండ్ల గంగయ్య, మాజీ ఎంపిటిసి రంగన్న, నాయకులు కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురం రాములు ,కొత్తూరి మహేష్, గొల్లే సంపత్, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునిల్, జక్కుల అనిల్ కుమార్, జాడి రాజు, నిజానపురం చందు, బండారి వినోద్‌కుమార్, బత్తిని తిరుపతి, జక్కుల జనార్ధన్, చిరంజీవి తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

చందుర్తి, ప్రభాతవార్త :



దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 13వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎంపిటిసి పులి రేణుక సత్యంగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, పార్టీలకతీతంగా ప్రజలందరికీ ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. వైయస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోనే ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసిన్, ఇమ్రాన్, జమాల్, ఆష్రప్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపూర్ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని సిరిపూర్ తండా గ్రామంలో తీజ్ ఉత్సవాలను శుక్రవారం తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యగోవింద్ నాయక్‌మాట్లాడుతూ బంజారాల పండుగలలో అతి ముఖ్యమైనదని ఈ తీజ్ ఉత్సవమని ఈ పండుగ వివాహం కానీ ఆడపడుచులు, యువతులు తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటూ పవిత్రమైన గోధుమ నారు పోసి కొత్తబుట్టలో ఉంచి సాంప్రాదాయంగా దేవుళ్ళకు మొక్కులు చెల్లించి మూడుపుటలు నీరు పోసి వారి కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని పాడిపంటలు బాగా ఉండాలని,మంచి దిగుబడి రావాలని, మంచి భర్త రావాలని కోరుకుంటారాని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ సాంప్రదాయబద్ధంగా బోగ్ బండారు నైవేధ్యం అమ్మవార్లకు సమర్పించి సిరిపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగో బంజారా నంగారా రాష్ట్ర వ్యవస్థాపకుడు నునావత్ రాజు, బంజారా నాయకులు భాదవత్ రామునాయక్, తిరుపతి నాయక్, వినోద్ నాయక్, భూక్య తిరుపతి నాయక్, నభవాట్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కి ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్దంతిని పురస్కరించుకుని పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి శుక్రవారం ఘన నివాళులర్పించారు.అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారాని, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఋణమాఫీ, విద్యార్థులకు ఫీ రియంబర్స్‌మెంట్ ,పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, ఆసరా పెన్షన్లు, వైద్య విధానంలో 108,104 సౌకర్యాలను కల్పించిన ఘనత సిఎం వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముఖీమ్, మాజీ ఉపసర్పంచ్ ఆగబాలయ్య, మేడిపల్లి గ్రామశాఖ ముగ్గు గణేష్, మెట్‌పల్లి కా ంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, అందె మారుతి, పుల్ల రాజగౌడ్, బొడ్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ కార్డుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పెన్షన్ కార్డులను రాగంపేట గ్రామ సర్పంచ్ మామిడి లత రాజేశం గ్రామ తెరాస అద్యక్షులు గోపుశ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో పంపిణి చేశారు. అనంతరం నూతన ఆసరా పెన్షన్‌లు లబ్దిదారులు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు. లబ్దిదారులు ఎంతో ఆనందంతో తెరాస ప్రభుత్వఆనికి కెసిఆర్‌కు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు జైజైలు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత రాజేశం, ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షఫీక్ రహ్మాన్‌పాషా, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జెల శంకర్, గ్రామ పంచాయితి వార్డు సభ్యులు పబ్బ అనసూయ శ్రీనివాస్, గోపు రమ జితేందర్ రెడ్డి, యామ గంగరాజు, గసింకటి సోనియ కుమార్, గడ్డం భూంరెడ్డి, పంచాయితి కార్యదర్శి శ్రీకాంత్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు దీటి మధు, కల్లెం రవీందర్ రెడ్డి, ఎలిగేటి మల్లేశం, దీకొండ రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ అరెస్టులతో న్యాయ పోరాటాన్ని ఆపలేరు

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



అక్రమ అరెస్టులతో న్యాయ పోరాటాన్ని ఆపలేరని నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్ అన్నారు. తంగళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన ప్రజాప్రతినిధులను వారి పదవుల నుండి తొలగించాలని, భవిష్యత్తులో కూడా ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తంగళపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన చుక్క శేఖర్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మునిగెల రాజు, రెడ్డిమల్ల భాను, మండల కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్, వాసు, బాలు, పర్శరాం, భరత్, సాయి ప్రసాద్‌పరామర్శించారు. వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో న్యాయ పోరాటాన్ని ఆపలేరని అన్నారు.

## ఎరువుల వాడకంపై అవగాహన

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండలం మానాల గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత వానాకాలంలో వరిపంటలలో ఎరువుల వాడకంపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వేములవాడ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఎరువుల వినియోగం ముఖ్యంగా నత్రజని ఎరువు(యూరియా)ను వాయిదాల పద్ధతిలో మొక్కకు అందించడం వలన మొక్కలు చురుగ్గా, సమర్థవంతంగా వినియోగించుకుంటాయని అన్నారు. విడతలవారీగా యూరియా వాడడం వల్ల పెరుగులు, తెగుళ్ళ తాకిడిని తగ్గించి దిగుబడి పెరుగుతుందన్నారు. మొత్తంగా ఎరువులపై ఖర్చు పొదుపు చేసుకోవచ్చని, అలాగే కాండం దృఢత్వంగా పెరగడానికి పొటాష్ తోడ్పడుతుందని, సరిపడా పొటాష్ మొక్కకు అందిస్తే ఎదుగుతున్న మొక్కలు తేమ నష్టపోకుండా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏడీఏ వి.భాస్కర్, మానాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వి.విజయ్, మానాల గ్రామ రైతులు కొమ్ముల తిరుపతిరెడ్డి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను అభినందించిన విద్యాశాఖ అధికారి

జగిత్యాల బ్యూరో్ ,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉద్యోగుల క్రీడా పోటీలలో భాగంగా క్రికెట్ నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన జిల్లా విద్యాశాఖ టీంని జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలో విద్యాశాఖ గెలుపొందడం సంతోషమని పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగురి సురేష్, మ్యాన పవన్‌కుమార్, కొంతం నగేష్, గంగాధరి మహేష్, గొల్లపెల్లి మహేష్ గౌడ్, భోగ శ్రీనివాస్, మురళి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో అన్నదానం మిన్న

### మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల బ్యూరో్ ,ప్రభాతవార్త :

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు. మా ర్యాండేయ నగర్ శివ హిందూ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద శుక్రవారం మంగళ వాయిద్యాలు మట్టి గణేష్ మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణహరి, శివ హిందూ యూత్ సభ్యులు లైశెట్టి శివ, మ్యాదరి రామకృష్ణ, శ్రీధర్, పరమ్, మనపురి మహేష్, సాయికృష్ణ, విక్కి, అరుణ్, అజయ్, సాయి, జయంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చి- మడమ తిప్పని మహనీయుడు వైయస్సార్

### - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, అపర భగీరథుడు, వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అంటేనే వైయస్సార్ అని, ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైయస్సార్ అన్నారు. రైతులకు అండగా ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం సాహసోపేత నిర్ణయం అని హర్షం వ్యక్తం చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ ఇచ్చి వారి ఉన్నత చదువులకు అండగా నిలబడిన మహనీయుడు అని కొనియాడారు. ఆరోగ్యశ్రీతో ఎంతోమంది ప్రాణాలకు జీవం పోసిన వైయస్సార్, 108 ఆపదలో, 104 ద్వారా ఇంటింటికి వైద్యం, జలయజ్ఞం, 9 రకాల రేషన్ సరుకులు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మహానేత ఆశయ సాధనకు ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, లింగాల భూపతి, నెరెల్లా నరసింగం, సామల గణేష్, మునిగల రాజు, పొన్నాల పర్శరాం, బాలసాని శ్రీనివాస్, ఎడమల ప్రతాప్‌రెడ్డి, ఆరెపల్లి బాలు, ముక్క శ్రీనివాస్, బండి పర్శరాం, వెల్పుల సాయి ప్రసాద్, భరత్ గుగ్గిళ్ల, బండి యోగి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మగుండాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలి

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి ఆలయంలోని పవిత్రమైన ధర్మగుండాన్ని భక్తులకు అందు బాటులోకి తీసుకురావాలని శుక్రవారం రాజన్న ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు తలనీలాలు తీసే సమయంలో నాణ్యమైన బ్లేడ్‌లను ఉపయోగించాలని అన్నారు. భక్తులకు క్యూలైన్లలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈవోను కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ సుగుణాకర్‌రావు, కో కన్వీనర్ లింగంపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, వాసం మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంక్షేమ పథకాలు అంటేనే వైఎస్ఆర్ గుర్తుకొస్తారని, ఇందిరమ్మ ఇళ్ళు, ఆసరా పెన్షన్లు, 108 వాహనాలు, ఆరోగ్యశ్రీ, నిరుపేద విద్యార్థులకు ఫీజురీయంబర్స్‌మెంట్ లాంటి ఎన్నో పథకాలతో ఇప్పటికి వైఎస్ఆర్ ప్రజల గుండెలలో నిలిచి మహానేతగా కీర్తింపబడ్డారని కొనియాడారు. చెదరని చిరునవ్వుతో ప్రతీ పేదవాడిని పలకరించే రాజన్న, అందరిని విడచి తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోయి 13 ఏండ్లు గడిచినా వారి సేవలతో నేటికి ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### - ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు, నేతలు మంత్రి కేటిఆర్ ఆదేశాలతో లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ 18 మంది లబ్ధిదారులకు 5.47 లక్షల విలువైన చెక్కులను అందించడం జరిగిందన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజన్న, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్, ఎగుర్ల కనకరాజు, వెంగళ రమేష్, మల్లికార్జున్, లింగం, అరవింద్, నాలుగొండ శ్రీనివాస్, గణగోని శ్రీనివాస్, నేరెళ్ల అనిల్‌గౌడ్, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సురేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన బిజెపి కార్యకర్తలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గత నెల 27న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో పార్టీలో చేరి తొలిసారిగా పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చిన బిజెపి నేత గొట్టిముక్కుల సురేష్‌రెడ్డికి స్థానిక బిజెపి నాయకులు , కార్యకర్తలు, జీఎస్ఆర్ అభిమానులు స్వాగతం పలికారు. సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్ హనుమాన్ దేవాలయం వద్ద కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, పూసాల రోడ్డులో గల స్వర్గీయ వెంకటస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం నివాళులర్పించారు. అనంతరం రోడ్డుషో సుగ్లంపల్లి, చిన్న కాల్వల, పెద్దకాల్వల, రంగంపల్లి మీదుగా పెద్దపల్లి కమాన్, జెండా, మసీదు, అయ్యప్ప గుడి, బస్టాండ్ మీదుగా బందంపల్లి స్వరూప గార్డెన్ వరకు సాగింది. శ్రీధర్ పటేల్, సజ్జాద్, గంగుల సంతోష్, అడ్డగుంట శ్రీనివాస్, గంగుల సతీష్, బాలసాని స్టాలిన్, మొలుగూరి రాజవీరు, మోరె మనోహర్ తదితరులున్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 13వ వర్ధంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో శుక్రవారం వైయస్సార్ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్ నివాసంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, కనకయ్య మాట్లాడుతూ వైయస్సార్ పేద ప్రజల దేవుడని కొనియాడారు. వైయస్సార్ హయాంలో ప్రతి పేదవాడికి అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చి ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్యం అందించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫ్యాన్‌లు, లైట్లు విరాళం

కోనరావుపేట, ప్రభాతవార్త



మండలంలోని కొలనూర్ గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫ్యాన్‌లు, లైట్లు మాజీ విద్యాకమిటి చైర్మన్ వీరబోయిని తిరుపతి అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు అవస్థలను గుర్తించిన తిరుపతి రూ. 5 వేల విలువగల మూడు ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైటులు అందజేశారు. విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినప్పుడే మంచిగా చదువుకుంటారని తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల యమునా, ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్, ఉపసర్పంచ్ శంకర్, హెచ్ఎం ఎల్లయ్య, మహేష్, వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## బిక్షాటనతో విఆర్ఏల నిరసన

మంథని రూరల్ - ప్రభాతవార్త



విఆర్ఏల హక్కుల సాధనకోసం చేస్తున్న నిహారదీక్షలో భాగంగా శుక్రవారం మంథని పట్టణంలో విఆర్ఏలు బిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 41రోజులుగా సాగుతున్న విఆర్ఏలు నిరవధిక సమ్మె చేస్తున్న చేస్తుండగా దీనిలో బాగంగా మంథని మండల కేంద్రంలో విఆర్ఏల జెఎసి ఆధ్వర యంలో వారు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రాష్ట్రంలోని 23వేల మంది విఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని అదేవిధంగా విఆర్ఏ ల డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ట్రినిటీ విధ్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ధ్యాన్ చంద్ జయంతి సంధర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ట్రినిటీ ప్రైమరీ విధ్యార్థులు ప్రతిభ చాటారు. మొదటి స్థానంలో 200 మీటర్లలో పి.ఆరాధ్య, వై.వర్షిత్, 600 మీటర్లలో రెండో బహుమతి ఒతిన్, 400 మీటర్లలో పి.మణికంఠ, లాంగ్ జంప్‌లో పి.మణికంఠ లు గెలుపొందారు. విధ్యార్థులను డిఈవో మాధవి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో సురేందర్, షఫీ , శేఖర, విధ్యార్థులు, తల్లిదండ్రులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కలవేన లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స చేయించుకొని సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 17వేల రూపాయల చెక్‌ను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, మాజీ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు మార్త దేవేందర్, లక్కం ప్రభాకర్, బర్ల స్వామి, కలవేన మల్లయ్య, కోట రాజేశం, గొర్ల మహేష్, వైద్య హరీష్, లక్కం ప్రభాకర్, చెలుకల జితేందర్, నగునూరి మల్లయ్య, దొంతుల రాకేష్ తదితరులున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్థంతి వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతులందరికీ రూ.లక్ష వరకు రుణామాఫీ ఒకే సారి మాఫీ చేసిన ఘనత రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు. రైతులకు కరెంట్, ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్, ఫీజ్ రియింబర్స్‌మెంట్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకవచ్చిన మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రవీందర్, మందాల లింబయ్య, శంకర్,ధర్మయ్య, నిత్యానందం,కాశీరాం, మల్లేశం, రవి, తిరుపతియాదవ్, వినయ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

**- జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఇనుముల**

మంథని - ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నేటికి మిగిలి ఉన్నాయని ప్రజల గుండెల్లో వైఎస్ స్థానం సుస్థిరంగా ఉంటుందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైస్ రాజశేఖర్‌రెడ్డి 12వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 6సంవత్సరాల పాటు పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు చేసిన సేవలు మురిచిపోలేనివన్నారు.



ముఖ్యంగా విద్యార్థుల జీవితాలను ఉన్నతస్థాయికి తీసుకెల్లటానికి ఫీజురియంబర్స్‌మెంటు పథకం అదేవిదంగా పేదలకు ఆరోగ్యశ్రీ, 104, 108, రైతులకు రుణమాఫీ లాంటి అద్బుతమైన పథకాలను అమలు చేశారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆయన మంత్రి వర్గంలో ఉండటంతో శ్రీధర్‌బాబు విజ్ఞప్తుల మేరకు మంథని నియోజకవర్గానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎన్నో చారిత్రాత్మక అభివృద్ధి పనులు చేశాడన్నారు. వీటిలో మంథనికి జెఎన్‌టియు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపెల్లి ప్రాజెక్టుతో పాటు మంథని నియోజకరంలోని అన్ని మండలాలకు జూనియర్ కళాశాలలు, కాటారంలో పాలిటెక్నిక్ కళాశాల మొదలైన ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. చివరిశ్వాస వరకు పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలని ప్రయత్నించి మహానీయుని అడుగు జాడల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ సర ్పంచ్ ఒడా ్నల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, కౌన్సిలర్లు పెం ద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట ్ల హన్మంతరావు, సీనియర్ నాయకులు ఆజీంఖాన్, గోటికార్ కిషన్, రాంరాజశేఖర్, మంథని సత్యం, మంథని శ్రీనివాస్, కుడుదుల మహదేవ్, కన్నూరి బాపు, పెరుగు తేజ, ఎరుకల మహేశ్, పొరండ్ల రంజిత్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నెలలుగా ఏఎల్‌పిలో మాస్టర్లు విధులేమో డిస్పెన్సరీలో...

## ఆపై కాంట్రాక్టు కార్మికునిపై దాడి స్పందించని కార్మిక సంఘాలు

రామగిరి-ప్రభాతవార్త

అధికారికంగా అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టులో మాస్టర్లు పడి ఇద్దరు జనరల్ మంజ్దూర్ కార్మికులు (డిప్యూటేషన్) లిఖిత పూర్వకంగా అనుమతులు లేకుండా సంవత్సరంపై సెంటీనరీకాలనీ డిస్పెన్సరీలో ఇద్దరు మంజ్దూర్ కార్మికులు పలుకుబడులను వారు ఫైరవీలు చేసుకుంటూ అనధికారికంగా నెలలుగా విధులు నిర్వహింస్తున్నారని, అంతే కాకుండా తనపై జూలుం ప్రదర్శించి దాడికి పాల్పడంటం జరిగిందని దీనిపై డైరెక్టర్‌తో పాటు సంస్థలోని వివిధ అధికారులకు ఓ బాధితుడు పీర్యాధు చేసినట్లు సమాచారం. వివరాల్లోకి వేళ్ళిఏ రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు జనరల్ మంజ్దూర్ కార్మికులు వారికి ప్రభుత్వంలోని ముఖ్య శాఖలోని ఇద్దరు అధికారుల పైరవీతో, ఏఎల్‌పిలోని అధికారులను వివిధ ప్రలోభాలతో మచ్చిగా చేసుకొని వారి అధికారంను వినియోగించి. డిప్యూటేషన్ లేకుండానే సంవత్సరంపై డిస్పెన్సరీలో ల్యాబ్ టేక్నిషయన్‌గా ఏఎల్‌పిలో మాస్టర్లు పడి విధులేమో డిస్పెన్సరీలో సంవత్సరంగా పని చేస్తున్నారని అంతే కాకుండా తాను గత ఏడు సంవత్సరాలుగా ఇదే డిస్పెన్సరీలో కాంట్రాక్టు కార్మికునిగా ల్యాబ్ టేక్నిషయన్‌గా పని చేస్తున్న నాపై దాడి చేయ్యడం జరిగిందని, దీనిపై విచారించి దాడిచేసి కార్మికునిపై చర్యలు తీసుకువాలని ఫీర్యాధులో బాధితుడు పేర్కోన్నట్లు సమాచారం.





### స్పందించని కార్మిక సంఘాలు

గనులపై నిర్వహించే వివిధ మీటింగ్‌ల్లో వివిధ కార్మిక సంఘాలు కాంట్రాక్టు కార్మికుల హక్కులను కాపాడటంకు పోరాడుదామనే నాయకులు ఈ ఆర్జీ3 ఏరియాలోని డిస్పెన్సర్లీలో గత వారం రోజుల క్రతం జరిగిన ఘటనపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉన్నది. ప్రత్యేక అధికారులు విచారణ జరిగేనో డిప్యూటేషన్ లేకుండా కేవలం ఇద్దరు కార్మికులనే ఏ విధంగా కొనసాగిచారో.? ప్రత్యేక అనుమతుల కొరకు ప్రతిపాదలను సంవత్సరం నుంచి తీసుకోకపోవడంలో అంతర్యమేంటో.? ఇందులో నిజంగానే కార్మికులు నాయకులు చేస్తున్న గుసగులు సర్టిఫికేట్స్ లేకున్న సంబంధిత శాఖ లోని వారు కొనసాగుతున్నారా.? ప్రభుత్వ, సింగరేణి అధికారుల అధికార అనుమతులు లేకుండా దుర్వినియోం.? లేకా ముడుపుల వ్యవహారం ఉన్నదా.? తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు విచారణ జరిగేనా వేచి చూద్దాం.!

## వైఎస్సార్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలి

**- కేశనపల్లి వైఎస్సార్ విగ్రహం వర్థంతి**

ముత్తారం, ప్రభాతవార్త.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని, ఆయన సేవలు మరువలేనివని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. శుక్రవారం వైఎస్సాఆర్ 12వ వర్ధంతి సందర్భంగా కేశనపల్లి గ్రామంలోని వైఎస్సాఆర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో మహాపాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకొని ఏకకాలంలో రైతు రుణమాఫీ, విద్యుత్ బకాయిలను మాఫీ చేసిన మహానీయుడని కొనియాడారు. పేదల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతోపాటు ఆరోగ్య శ్రీ లాంటి ఉచిత పథకాలను ప్రవేశ పెట్టిన మహానీయుడని కొనియాడారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు లక్కం ప్రభాకర్, కోల విజయ్ గౌడ్, శ్రీనివాస్, అల్లం కుమారస్వామి, దుండె రాజేశం పాల్గొన్నారు.

## ఆలయం అవరణలో నాటిన పంచవటి నక్షత్ర వనం మొక్కలు

కోనరావుపేట,ప్రభాతవార్త



మండలంలోని సుద్దాల గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో పంచవటీ నక్షత్ర వనం మొక్కలను నాయకులు నాటారు. శుక్రవారం తత్వదర్శి ఫౌండేషన్ అచకర్య అభినవ్,స్వామిదాస్ ఆధ్వర్యంలో మహాదృక్షాలు నాటారు. ఈ సందర్భంగా స్వామి దాస్ మాట్లాడుతూ మర్రి,మేడి, జువ్వి,వేపా, వేదురు,మోదుగా, విప్ప,కదంబ వంటి వివిధ నక్షత్రాలకు సంబంధించిన మొక్కలను ఆధ్యాత్మికంగా, పంచంగా పరంగా గుర్తించి మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈ మొక్కల ద్వారా రేడియేషన్ తగ్గించడం, ఆయుర్వేదికంగా ఎంతో ఉపయోగకరంగా మనుషులకు అందుబాటులో విధంగా వీటిని పెంచడం జరుగుతుందన్నారు. ఆద్యాత్మికతో పాటు ఆహ్లాదకరమైనా వాతవారణానికి ద్రోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగరాజు, నాయకులు కచ్చకాయల మహేష్, శంకర్,శ్రీనివాస్, విలేజీ పోలీస్ ప్రమోద్, అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, మంగళగిరి కిష్టయ్య,మంగళగిరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చే నాయకుడు దేశంలోనే కేసీఆర్ ఒక్కడే...!!!

## -- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త:

ఉమ్మడి రాష్ట్రంలో గోసపడ్డ బతుకులను చూసి చలించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కళ్ళలో ఆనందం చూడాలన్న సంకల్పంతో సిఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అభివృద్ధితో పాటు వయో వృద్ధులకు ఆసరా పెన్షన్లు అందించి పేద ప్రజల కుటుంబాలకు పెద్దన్నలా నిలిచారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో ఆసరా లబ్ధిదారులకు 1671 మందికి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాట ఎన్నడు తప్పలేదని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళ, గీత, నేత, అంగవైకల్యం కలిగిన వారందరికి పెన్షన్లు మంజూరు ఇస్తామని చెప్పిన విధంగానే సిఎం కేసీఆర్ వారందరికి పెన్షన్లు అందిస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు దేశంలో కేసీఆర్ ఒక్కడేనని ఎమ్మెల్యే రవిశంకర్ పేర్కొన్నారు. ఎనిమిదేళ్ళ క్రితం పెన్షన్ల కోసం ఎన్నో బాధలు పడ్డారని, టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, రైతు పక్షపాతిగా రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంటు అందిస్తున్నామన్నారు. కొత్తగా అందిస్తున్న పెన్షన్ల వల్ల లబ్ధిదారుల కళ్ళలో వెలుగులతో పాటు ఆత్మగౌరవాన్ని కేసీఆర్ నింపారని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెండ్లీలకు సైతం కళ్యాణలక్ష్మి, షాదీముభాకర్ ద్వారా కేసీఆర్ ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని కూడా ఎమ్మెల్యే తెలిపారు. ఒక వైపు సంక్షేమం, మరోకవైపు అభివృద్ధితో దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ అభివృద్ధి పథంలో కేసీఆర్ తీసుకెళ్తున్నారని అన్నారు. అనంతరం ఆసరా లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యేతో సహా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, మధుసూదన్ రావు, సాగర్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, ఉపాధ్యాక్షులు పోతాని రవితో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# ఉచిత కోచింగ్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

## - ఎల్ఎం కొప్పుల ట్రస్టు నిర్వాహకురాలు స్నేహలత

ధర్మపురి, ప్రభాతవార్త :

డీఎస్సీ, గురుకుల టీచర్ అభ్యర్థులందరూ ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగించుకొని ఉద్యోగాలు సాధించాలని ఎల్ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు కొప్పుల స్నేహలత అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రాలలో డీఎస్సీ, గురుకుల అభ్యర్థుల కోసం ఎల్ఎం కొప్పుల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని, తమకు ఏదైనా అవసరాలు ఉంటే తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సాయం అందిస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఎల్ఎం కొప్పుల ట్రస్టు ఆధ్వర్యంలో కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థుల కోసం నిర్వహించిన శిక్షణా కేంద్రంలో చాలామంది కష్టపడి చదివారని, వారిలో కొందరు క్వాలిఫై అయ్యారని అలాగే ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగించుకొని విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, జడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, ఏఎంసి చైర్మన్ అయో ్యరి రాజేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల ఆల్ఫోర్స్ బాలికల కళాశాలలో కల్చరల్ ఫాంటసీ 2022

## విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :

ఉత్సాహంగా, ఉల్లాసంగా జగిత్యాల ఆల్ఫోర్స్ బాలికల కళాశాలలో కల్చరల్ ఫాంటసీ 2022 ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలపై చాలా అవగాహన కల్పించాలని, వాటిపట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సహాకాలను అందించాలని, అప్పుడే విద్యార్థులు ఉత్సాహంగా అన్ని రంగాలలో పట్టు సాదిస్తారని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు.

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక జగిత్యాలలోని ప్రైవేట్ వేదికపై బాలికల జూనియర్ కళాశాల వారి ఆద్వర్యంలో ఆకాశమే హద్దుగా ఆల్ఫోర్స్ ఫాంటసీ 2022 పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయ బద్దంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతిదేవి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఆ సందర్భంగా నరేంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కలల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని అన్నారు. విద్యాసంస్థలు 2020 నుండి 2021 వరకు సంవత్సరంలో కరోనా మహమ్మారి కారణంగా తీవ్ర నష్టం జరిగిందని విద్యార్థులు ఎంతో కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరిని అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపల్, అధ్యాపక బృందం తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు









# ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ని పరామర్శించిన కౌన్సిలర్ నరేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఆరో వార్డు



మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను పరామర్శించారు. ఆయన స్వగృహం కమలాపూర్‌లో ఈటల రాజేందర్ ఎమ్మెల్యేని కలిసి వారి తండ్రి ఈటల మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్ వెంట చిన్నాల శ్రీకాంత్, చిన్నాల కార్తీక్, పసునూటి నరేందర్, బొల్ల వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలి

**స్వశక్తి మహిళా సంఘాలలో ప్రత్యేక సమావేశాల ఏర్పాటు**

**ప్రతి అంగన్‌వాడి కేంద్రం,ఆసుపత్రిలో ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు**

**ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :

జిల్లాలో అర్హులలైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాదికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ జి. రవి, జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డిఆర్‌డిఓ వినోద్‌కుమార్, ఆర్డివో లతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ 2004 జనవరి 1 నుండి 2004 డిసెంబర్ 31 వరకు జన్మించిన పిల్లల వివరాలను స్థానిక పంచాయితీలు, మున్సిపాలిటీలు నుండి సేకరించి వారిని నూతనంగా ఓటరుగా నమోదు చేయాలని అదే విధంగా గత సంవత్సర కాలంలో మరణించిన వారి వివరాలను పంచాయితీ, మున్సిపాలిటి నుండి సేకరించాలని సూచించారు. పంచాయితీలు, మున్సిపాలిటీల నుండి వచ్చిన జాబితాను బూత్‌స్థాయి అధికారుల పరిధి నిర్ధేశించి బాధ్యతలు అప్పగించాలని, నూతన ఓటరు నమోదు, మరణించిన వారిని తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలలో బూత్ లెవెల్ స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, సెప్టెంబర్ 5 నుండి 9 వరకు సదరు సమావేశాలు ప్రారంభించాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి బూత్ కవర్ అయ్యేలా స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు జిల్లాలో ఉన్న గర్భవతులు, బాలింతలను ఓటరు జాబితాలో నమోదు చేయడంపై శ్రద్ధ వహించాలని, ఇందుకు గాను అంగన్‌వాడి టీచర్లును, సహాయకులను వినియోగించుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న కళాశాల నుంచి విద్యార్థుల్లో అంబాడిసర్ లను ఏర్పాటు చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో చదువుతున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. సెప్టెంబర్ 19 నుంచి 24 వరకు జిల్లాలో ఉన్న ఆసుపత్రిలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని జిల్లాలో ఉన్న వ్యాపారులతో చర్చించి వారి సంస్థలో పని చేస్తూ ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల జాబితా సదరం క్యాంపు నుంచి సేకరించి వారి వివరాలను ఓటరు జాబితాలో నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఓటరు ప్రాముఖ్యత వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బూత్ లెవెల్ అధికారిగా విఆర్‌ఓలు ఉన్న చోట ఇతరులకు భాధ్యతలు అప్పగించాలని సూచించారు.



# ఘనంగా రాజశేఖర్ వర్ధంతి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

వైస్ రాజశేఖర్‌రెడ వర్ధంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. 13వర్ధంతి సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షుడు చొక్కల రాము గాంధిచౌక్‌లో. వైస్ రాజశేఖర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గల ప్రజలకు ఎన్నొ సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడు అని కొనియాడరు. పాద యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసు కొని సమస్య పరిష్కరం దిశగా ఎన్నొ సంక్షేమ పథకాలను అమలు చేసి నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతి నిధి అను ముల శ్రీకాంత్ రెడ్డి, మ్యాన లక్ష్మినారయణ, గుండేటి శేఖర్, అనిల్, కర్ణాకర్, సత్యం,



ఎల్లయ్య, సాయకృష్ణ తదితరుల పాల్గొన్నారు. కాంగ్రెస్ అధ్వర్యంలో వైస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడులకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్య నారయణ వైస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి బడుగు బలహీన, వైనార్టి వర్గాలకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. పేదల వారి పిల్లల చదువులకు ఫీజు రింబర్స్ మెంట్, ఉచిత వైద్యం, రైతులకు రుణ మాపి, పంటలకు మద్దతు ధరలాంటి అంశాలను అమలు చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో



పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాల్‌రాజ్, సూర దేవరాజ్, కిష్టయ్య, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు

### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

*రామడుగు, ప్రభాతవార్త:*



విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెదిర గ్రామంలో 2 కోట్ల 3 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన కస్తూర్బా పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే రవిశంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల కోసం 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వం తరపున ప్రతి ఏటా ఒక్కో విద్యార్థిపై లక్షా 25 వేల రూపాయలను సంవత్సరానికి ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యావిదానం ద్వారా 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి విదేశాల్లో చదువుకునే విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐఎఎస్, ఐపిఎస్‌లుగా, సివిల్స్‌లో ఉద్యోగం సాధించేందుకు ప్రభుత్వం తరపున ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తీగల సంగీత రాజశేఖర్, ఎంపిటిసి సభ్యుడు అనిల్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి మారుకొండ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపిడివో మల్వోత్రా , తహసీల్దార్ రాజ్ కుమార్ తదితరులున్నారు.

## గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

### కరీంనగర్ సిపి సత్యనారాయణ

*కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:*



గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ కేంద్రంలో శుక్రవారం వినాయక చవితి సంధర్బంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులను కోరారు. ఉత్సవాలకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు. నిర్వాహకుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. డిజెలపై నిషేదాజ్ఞలు ఉన్నాయని తెలిపారు. అల్లర్లు జరిగేందుకు ఆస్కారం ఉందని భావిస్తే ముందూ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర వర్గాలకు చెందిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్ర మంలో అడిషనల్ డిసిపి చంద్రమోహన్, ఏసిపిలు తుల శ్రీనివాసరావు, ప్రతాప్, ఇన్స్‌పెక్టర్లు వెంకటేశ్వర్లు, సిహెచ్ నటేష్, దామోదర్‌రెడ్డిలతో పాటు పోలీసు అదికారులు, మండప నిర్వాహకులున్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ
### - సెప్టెంబర్ 9న జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



జిల్లాలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్య నారాయణ సంబంధిత అది.కారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డిసిపి రూపేష్, అదనపు కలెక్టర్‌లు లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సంబంధిత అధికారులతో గణేష్ నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9న నిర్వహించి వినాయక నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు చేయాలని తెలిపారు. ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరపడానికి భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు సహకరించాలని, నిమజ్జన ప్రక్రియ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రకృతిని సంరక్షించాలని, ఆగణేషుడు బోధిస్తాడని, దానికి అనుగుణంగా జిల్లాలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తామని, అందరూ సహకరించి నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, డిసిపి రూపేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులున్నారు.

## ఎంపి 'అరవింద్'ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### -కోరుట్ల స్వర్ణకారులకు మద్దతుగా వెళ్తున్న ఎంపి

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

కోరుట్ల స్వర్ణకారులకు మద్దతుగా వెళ్తున్న నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌ను మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి



హనుమాన్ ఆలయం వద్ద శుక్రవారం మెట్‌పల్లి పోలీసులు ఆదుపులోకి తీసుకుని ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివరాళ్లోకి వెళితే...కోరుట్ల పట్టణంలో ఓ మతానికి చెందిన బంగారు అభరణాల షో రూమ్ పెడుతున్నాడాని...దీంతో స్థానిక స్వర్ణకారులకు ఉపాధి దెబ్బతింటుందనే విషయం ఎంపి అరవింద్‌కు నిజామాబాద్‌లో, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు మెట్‌పల్లిలో వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. అనంతరం కోరుట్ల, మెట్‌పల్లి స్వర్ణకారులు మెట్‌పల్లిలో సమావేశమై దుకాణాలు బంద్ పాటించి...కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సిఐ రాజశేఖర్‌రాజును కలిసి సమస్యను తెలిపారు. కాగా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే ముందస్తు చర్యల్లో భాగంగా మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెట్‌పల్లి, కోరుట్ల సిఐలు ఎల్.శ్రీను, రాజశేఖర్ రాజు పోలీస్ సిబ్బందితో కలిసి ఎంపి అరవింద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## అయిలాపూర్ సర్పంచ్ అవినీతిపై విచరణ

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



మండలంలోని అయిలాపూర్ గ్రామ పంచాయతీ పనులలో అవినీతి ఆక్రమ పనులను గ్రామ సర్పంచ్ పిడుగు రాధ చేపట్టారంటు గ్రామస్తులు జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే కాగ జిల్లా పంచాయతీరాజ్ అధికారి పల్లికొండ నరేష్ అధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యలయ అవరణలో శుక్రవారం విచారణ చేపట్టారు.గ్రామ పంచాయతీకి చెందిన 9 అంశాల పనుల్లో అవినీతి జరిగిందని, సర్పంచ్ భర్త సంధయ్య అతనే సర్పంచ్ వ్యవరిస్తు పలు అక్రమ పనులకు పాల్పడ్డాడని గ్రామస్తులు ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. డిపిఓ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో విచరణ చేపట్టాగా గ్రామస్తులు తమ సమక్షంలో విచరణ చేయాలంటు అగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా డిపిఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అవినీతి అక్రమలపై 109 మంది నుండి ఫిర్యాదులు వచ్చాయని ఇట్టి ఫిర్యాదుల అదారంగా సమగ్ర విచరణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. విచారణ సమయంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో చేరుకోగ కోరుట్ల ఎస్ఐ సతీష్ అధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విచారణలో డిఎల్‌పిఓ శంకర్, ఎంపీడీఓ నీరజ, అధికారులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్

*కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:*

వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని




అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని చైతన్యపరురి, కొత్తపల్లి మున్సిపాలిటీలో ఇంటింటా పరిసరాలను పరిశీలించారు. డెంగ్యూ సోకిన ఇంటిని, ఇరుగు పొరుగు ఇళ్లను సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి మంగళ శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. శానిటేషన్ సిబ్బంది అన్ని ప్రాంతాల్లో శానిటేషన్ డ్రైవ్, మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కొత్తపల్లి నుంచి జగిత్యాల రోడ్డు, రోడ్డు వెంట నాటిన మొక్కలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం హరితహారంలో మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షించాలన్నారు. మెప్మా పిడి రవీందర్, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, డిఆర్‌డివో శ్రీలత, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, మున్సిపల్ శానిటేషన్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

## డిమాండ్ల పరిష్కారం కోసం ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఏజెంట్ల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏజెంట్ల సంఘ అధ్యక్షుడు గూడూరు రాజగంగారాం ఆధ్వర్యంలో శుక్రవారం మెట్‌పల్లి ఎల్ఐసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి యాజమాన్యానికి వ్యతిరేకంగా ఏజెంట్లు నినాదాలు చేశారు. ముఖ్యంగా పాలసీదారులకు బోనస్‌రేట్లు పెంచాలని, పాలసీలపై విధిస్తున్న జిఎస్టిని రద్దు చేయాలని, ఏజెంట్ల సమస్యలను పరిష్కారించాలని నినాదాలు చేస్తూ ప్లక్లార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాజగంగారాం మాట్లాడుతూ ఆల్ ఇండియా లియాఫి పిలుపు మేరకు ఎల్ఐసి నిర్వహిస్తున్న వారోత్సవాలను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం మొండి వైఖరి వీడి ఏజెంట్ల సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. తమ నిరసనలు ఈనెల 7వరకు కొనసాగుతాయని సమస్యలు పరిష్కరించాలని తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లియాఫీ కోశాధికారి నాయిని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ ఏజెంట్లు సరోజన, మర్రి భాస్కర్, లింగాగౌడ్, కోటగిరి ప్రభాకర్, పురుషోత్తం, వెంటరత్నం, గంగయ్య, సింగ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ కరోనా నుండి త్వరగా కోలుకోవాలని...

## షిర్డీ సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటిఆర్ కరోనా వ్యాధి నుండి త్వరగా కోలుకోవాలని ఎల్లారెడ్డిపేట టిఆర్ఎస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో శుక్రవారం కేటిఆర్ పేరిట అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందు ఉంచుతున్న కేటిఆర్ ప్రమాదవశాత్తూ కాలుజారి గత రెండు నెలలుగా అనేక కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ఇటీవలే కరోనా సోకి హోం క్వారంటైన్‌లో చికిత్స పొందుతూ కొంత ఇబ్బందిపడ్డ నేపథ్యంలో తిరిగి ప్రజల వద్దకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా ముందుకు తీసుకుపోవాలనే తాపత్రయం కేటిఆర్‌ది అన్నారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని షిర్డీ సాయినాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మణరావు, ఎల్లారెడ్డిపేట సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, స్థానిక సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఒగ్గు రజిత బాలరాజు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పందిళ్ల నాగరాణి పర్శరాములుగౌడ్, ఎలగందుల అనసూయ నరసింహులు, వార్డు సభ్యులు జవాసి లింగం, గడ్డమీది లావణ్య, ఏఎంసి మాజీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గోషిక దేవదాసు, నేవూరి నవజీవన్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడ్ల సందీప్, మండల యూత్ అధ్యక్షులు ఎడ్ల లక్ష్మణ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సీత్యా నాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి కిషన్ మోహన్‌రెడ్డి, ఎలగందుల బాబు, గంట వెంకటేష్‌గౌడ్, మురళీమోహన్‌గౌడ్, యూత్ అధ్యక్షులు దొనుకుల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్వల పథకంలో భాగంగా లబ్దిదారులకు వంటగ్యాస్ సిలీండర్ల పంపిణీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని గూడెం గ్రామానికి ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకంలో భాగంగా లబ్ధి పొందిన వారికి వంటగ్యాస్ సిలీండర్లను సర్పంచ్ చిట్నేని సరిత శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా గూడెం గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలీండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు తీసుకురావడం జరిగిందని, మహిళల కోసం అనేక పథకాలు అమలు చేయగా, అందులో భాగంగా ఉజ్వల యోజన పథకాన్ని తీసుకురావడం జరిగిందని, దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి మల్లారం సంతోష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు జిల్లెల్ల మల్లేష్, బూత్ కమిటీ అధ్యక్షులు అజయ్, ప్రశాంత్, పరకాల రాజు, చేపూరి నర్సింలు, బొప్ప అంజయ్య, కోల మహేష్, చంద్రకాంత్, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశపెట్టిన పథకాల గురించి కొనియాడారు. ఒకే ఒక్క సంతకంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతులందరికీ లక్ష రూపాయల రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్మెంట్, అలాంటి ఎన్నో పథకాలతో బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాదాసు అనిల్, తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, వెలుముల రాంరెడ్డి, వేముల సత్యంగౌడ్, ముద్దం రాజు, పట్టణ అధ్యక్షులు తాళ్ల విజయ్‌రెడ్డి, ఉచ్చిడి బాల్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు సారుగు రాకేష్, సద్ది మధు, మచ్చ కొండయ్య, మద్దికుంట రాజాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ సేవలు మరువలేనివి

**- డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి**

**రుద్రంగి, ప్రభాతవార్త:**

దివంగత నేత డాక్టర్ వైయస్సార్ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 108 సేవలు, ఉచిత విద్యుత్, ప్రాజెక్టుల రూపకల్పనలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. రైతులకు ఎనలేని సేవలందించిన గొప్ప వ్యక్తి వైయస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పిడుగు రాజిరెడ్డి, అట్టెపెల్లి మల్లేశం, సుమంత్, రాజారెడ్డి, పుట్కపు రాజారెడ్డి, ఎర్రం లింగారెడ్డి, నడిపి నర్సయ్య, పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న ఆపద్బాంధవుడు గోవర్ధన్‌గౌడ్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

నిలువ నీడలేని వృద్ధ దంపతులకి ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు నిర్మించి ఇచ్చి వారి పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు సామాజిక కార్యకర్త, నాసిక్ మాజీ మేయర్, రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్. బోయినపల్లి మండలం వర్ధవెల్లి గ్రామానికి చెందిన నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన బోలుగం రాజవ్వ నిరుపేద వృద్ధురాలు. ఉండడానికి ఇల్లు లేక గుడిసెలో జీవనం సాగిస్తున్న తరుణంలో ఆ కుటుంబం యొక్క వివరాలు తెలుసుకొని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు చిదుగు గోవర్ధన్‌గౌడ్. ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు నిర్మించి ఇచ్చి శుక్రవారం గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.



## విద్యార్థులకు యూనిఫాం దుస్తుల పంపిణీ

**రుద్రంగి, ప్రభాతవార్త:**

రుద్రంగి మండలం గైదిగుట్ట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్థానిక ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్ ఆధ్వర్యంలో యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలను టిఆర్ఎస్ ప్రభుత్వం సమకూర్చుతున్నట్లు ఆమె తెలిపారు. మౌళిక వసతులు, ప్రజా సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వినాయకునికి కుంకుమ పూజలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని అంకూష్‌పల్లిలో ప్రతిష్టించిన వినాయకునికి మూడవ రోజైన శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వైభవంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గడ్డం రామచంద్రం, నీల కిరణ్, అరవింద్, వికాస్, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ మధుకర్ ఇటీవల మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతుని బంధువులకు రెండువేల రూపాయలు అందించారు. ఆయన వెంట వార్డు సభ్యులు మాడ రవీందర్ రెడ్డి, చింతల రాజయ్య, ఇట్టవేన రాజయ్య, పైడిమల్ల శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## తాడి కార్పొరేషన్ గీతన్నకు ఆర్థిక సహాయం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన జక్కే రాజయ్య గౌడ్ ఇటీవల తాటిచెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురికాగా హాస్పటల్ ఖర్చుల నిమిత్తం తాడి కార్పొరేషన్ నుండి చైర్మన్ బుర్ర వెంకటేశం సార్ ఐఏఎస్ 15వేలు మంజూరు చేశారు. పడిన వెంటనే తాడి కార్పొరేషన్ అధికారులకు సమాచారం అందించగా స్పందించిన బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి అండ్ తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం ఐఏఎస్ ప్రభుత్వం నుండి 15వేల రూపాయల చెక్కును బాధితునికి పంపించారు. శుక్రవారం అతనికి చెక్కును జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి రాజ్ మనోహర్ రావు జూనియర్ అసిస్టెంట్ ఎండి. యూసఫ్, సర్వాయిపాపన్న మోకు దెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు కృతజ్ఞత తెలియజేస్తూ బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అండ్ తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఐఏఎస్ కి కార్పొరేషన్ ఎండి. ఉదయ్ ప్రకాష్ సార్కి, త్వరగా చెక్కు రావడానికి కృషి చేసిన జూనియర్ అసిస్టెంట్ లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్కి, సర్వాయిపాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి, ఎంపిటిసి వాసాల నిరోషా, రామస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు గట్టు రామచందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు తాళ్ళపల్లి శంకరయ్య గౌడ్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ జక్కే సంపత్ గౌడ్, జక్కే లక్ష్మి, నారాయణ గౌడ్, జక్కే రాజయ్య గౌడ్, అధికారులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో 2వ రోజు కొనసాగిన ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని కోరుతూ ఎల్ఐసి ఏజెంట్లు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం జమ్మికుంటలో ఎల్ఐసి ఆఫీస్ ముందు ఎల్ఐసి ఏజెంట్లు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మిన్యూరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్ను పెంచాలని, ఏజెంట్ల బోనస్ను పెంచాలని, ఏజెంట్ల గ్రాట్యుకేట్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లియాఫీ పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చదుపల్ల నరసింహా రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

నిల్వ నీటిలో వ్యాధులను కలగజేసే క్రిములు వృద్ధి చెందుతాయని, ప్రతి శుక్రవారం పాత్రలను శుభ్రం చేసుకుని డ్రై డే పాటించాలని కరీంనగర్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు. శుక్రవారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ సందర్శించి స్థానిక 7వ వార్డులో ఇంటింటా తిరుగుతూ ఇంటి లోపల నిల్వ ఉన్న నీటిని పరిశీలిస్తూ ఇంటి యజమానులను ప్రతి రోజు తొట్టిలో నీరు శుభ్రం చేస్తూ మీ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈనెల 10న సిఎం కేసీఆర్ జగిత్యాల పర్యటన సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సహజ కాలేజీ నుండి దేశరజపల్లి వరకు రోడ్డు వెంబడి రోడ్డుకు ఇరువక్కల చెట్లు నాటాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కమీషనర్ వేణుమాధవ్, ఏఈ ఆసిఫ్, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్స్‌ను నియమించాలి

**మల్యాల, ప్రభాత వార్త:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్స్, స్వీపర్లను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వోద్నాల రాజశేఖర్, బోనగిరి దేవయ్యలు కోరారు. శుక్రవారం మల్యాల మండలంలోని తక్కలపల్లి, తాటిపెల్లి, బలవంతపూర్, మల్యాల, నూకపల్లి, రామన్నపేట, పోతారం ఉన్నత పాఠశాలల్లో సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో పాఠశాలల్లో తాత్కాలిక స్కావెంజర్లు పనిచేసేవారని, వారిని వెంటనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలో స్వీపర్లు లేకపోవడం వలన పారిశుధ్యానికి ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి త్వరితగతిన స్కావెంజర్లను నియమించాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్లు చేపట్టాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు నిధులను వెంటనే విడుదల చేయాలని, ప్రతినెల ఒకటో తేదిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికి వేతనాలు ఇవ్వాలని, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలన్ని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కొండపలుకుల నర్సింగారావు, ములుక విద్యాసాగర్, మండల అధ్యక్షులు కట్ట రామకృష్ణ పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్ 13వ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గం బొమ్మకల్ గ్రామంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తెలంగాణలో ప్రజలు తమ గుండెల్లో గుడి కట్టుకుని పూజిస్తున్నారని అన్నారు. మళ్ళీ వైయస్ రాజశేఖర రెడ్డి పాలన రావాలంటే వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, మల్లయ్య, లక్ష్మయ్య, సురేందర్, లక్ష్మి, పద్మ, అర్చన, శ్రీహిత, అమ్ములు, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థులు

**మల్యాల, ప్రభాత వార్త:**

కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 3 నుండి జరుగనున్న మాజీ ప్రధానీ అటల్ బిహారీ వాజ్‌పేయి మెమోరియల్ జాతీయ



స్థాయి కరాటే పోటీలకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఆల్ఫోర్స్ (ఎస్ఎస్‌వి) ఇ - టెక్నో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపిక య్యారు. ఈ మేరకు బాలుర విభాగంలో చక్రి, ప్రేమ్, సాయికుమార్, సౌమిత్ బాలికల విభాగంలో శ్రీజ, స్నేహర్షితలు జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు. కాగా కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థులను శుక్రవారం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్యాపక బృందం, పీఈటిలు పాల్గొన్నారు.

## అంగాన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తు, బరువు పరిశీలించిన జిల్లా అధికారి

**మల్యాల, ప్రభాత వార్త:**

అంగాన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషక పదార్థాలతో పాటు చిన్నారుల ఎదుగుదల పట్ల టీచర్లు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా శిశు సంక్షేమ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం మల్యాల మండలం కొండగట్టులోని రెండవ అంగాన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం పరిధిలోని లబ్ధిదారుల వివరాలను రికార్డులను పరిశీలించారు. అనంతరం కేంద్రానికి వచ్చిన చిన్నారుల ఎదుగులకు సంబంధించిన ఎత్తు, బరువు వివరాలను పరిశీలించారు.



అంతేకాకుండా కేంద్రంకు అందజేసిన బరువు నమోదు యంత్రం ద్వారా బరువు నమోదు చేసే ప్రక్రియను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.

## దుర్శేడ్‌లో ఆసరా పింఛన్లు పంపిణీ

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

మండలంలోని దుర్శేడ్ గ్రామంలో శుక్రవారం వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు 57 సంవత్సరాలు నిండిన మొత్తం 90 మంది లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేదలకు అండగా ఉండాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని అని అన్నారు. అర్హులందరికి పింఛన్స్ ఇవ్వడం ద్వారా వృద్ధాప్యంలో ఉన్న వారికి అలాగే వింతంతువులకు పింఛన్ ఆసరాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య,సంతోష్, రాజ్‌కమల్, భోగ తిరుపతి, కారోబార్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్లతో వృద్ధులకు అండ: ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా పింఛన్లతో ప్రభుత్వం వృద్ధులకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. కడెం మండలంలోని నర్సాపూర్, నచ్చనఎల్ల పూర్, మాసాయిపేట్, లింగాపూర్, సారంగాపూర్, ఎలగడప, దిల్‌వార్‌నగర్, లక్ష్మీనగర్, పాతమద్దిపడగ, కొత్త మద్దిపడగ, కడెం, కన్నాపూర్, పెద్దబెల్లాల్, చిన్న బెల్లల్ గ్రామ పంచాయతీ పరిధిలోని పింఛన్‌దారులకు కార్డులు ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో కేవలం రూ.75 పింఛన్ మాత్రమే ఇచ్చే వారని గుర్తు చేశారు. ఇందుకోసం నిరుపేదలు పైరవీలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ నేడు ఒక్కొక్కరికి రూ.2016 చొప్పున అందిస్తుండడంతో వారి మొఖంలో ఆనందం వెల్లివిరుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## కెరీర్ గైడెన్స్ విద్యార్థులకు అత్యవసరం

**- బలరాం జాదవ్**

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ తుల అరుణ్ జన్మదినం పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. బలరాం మాట్లాడుతూ తుల అరుణ్ తన తండ్రి ఆశయం కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఇప్పటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిందని, ఇందులో భాగంగానే ఈ రోజు నేరడిగొండ మండలంలో చదువుకుంటున్న వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కిరణ్‌రెడ్డి, కరస్పాండెంట్ కార్తీక్, వ్యాక్యాతలు అల్లం సాయి కృష్ణ, రమణగౌడ్, నిజాంబాద్, హైదరాబాద్ నుంచి వచ్చిన వక్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త



మండల కేంద్రంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ 51 పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలందరూ కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో పండుగ చంద్రశేఖర్, బిడ్వల్ రామ్‌కుమార్, బడుగు శ్యామ్, మణివీర, మహిళలు సుమలత, మీనా తదితరులు పాల్గొన్నారు.






## హరితహారం నాటిన మొక్కలను బాధ్యతగా కాపాడుకోవాలి

నేరడిగొండ, ప్రభాతవార్త

హరితహారం నాటిన మొక్కలను బాధ్యతగా కాపాడుకోవాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సజన్ రాథోడ్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశానికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరై మాట్లాడారు. పలు సమస్యలు విని వాటిపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా హరితహారంలో నాటిన మొక్కలను బాధ్యతగా కాపాడుకోవాలని, స్థానిక ఆస్పత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, జడ్పీటీసీ అనిల్ జాదవ్, తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, మండల ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సూర్యగార్డెన్‌లో నూతన కమిటీని సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం పార్టీలకతీతంగా ఎంతో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఏఎంసీ చైర్మన్ దావుల భోజన్న, బీజేపీ నాయకులు సకాటి దశరథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం నాయక్, కాంగ్రెస్ సభ్యులు ఆడ గజేందర్, మండల ఎంపీపీ రాథోడ్ సజన్, జడ్పీటీసీ అనిల్ జాదవ్, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

# ఆదిలాబాద్ వార్త



## ఘనంగా అంతర్జాతీయ అభియాన్ కార్యక్రమం

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలోని రాయిగూడలో శుక్రవారం అంతర్జాతీయ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జుగ్నక్ లక్ష్మి, ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఇన్‌చార్జి ఉమా రాణి, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి నిత పాల్గొన్నారు.



## పుట్టిన రోజు సందర్భంగా పండ్ల పంపిణీ

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాలలో సిరికొండ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్ రాజమణి దంపతుల కూతురి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.

## దంతన్‌పల్లి మండలం చేయాలని సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతి

ఉట్నూర్, ప్రభాతవార్త

దంతనపల్లిని మండలం చేయాలని కోరుతూ సాధన సమితి అధ్యక్షులు కుడిమేత మారుతి, ఎంపీపీ పంద్ర జై వంత్‌రావ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. 55 గ్రామాలు 11 గ్రామ పంచాయతీలు కలిగి మొత్తం 30 వేల జనాభాతో కలిగిన ప్రాంతాన్ని మండల చేయాలని ఆప్రాంతవాసులు కోరుతున్నారు. ఇందులో ముఖ్యంగా అధిక శాతం ఆదిమ గిరిజనులు, గిరిజనులు కలిగి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఎస్‌పీరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసంల ప్రభాకర్, సమితి ఉపాధ్యక్షులు మొహమ్మద్ మోహనిన్, దంతంపల్లి సర్పంచ్ ముచ్చినేని భూమన్న, కొత్తగూడెం సర్పంచ్ ఆత్రం రాహుల్, బీర్సాయిపేట్ సర్పంచ్ ముచ్చినేని భూమన్న పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటి విద్యార్థులకు అండగా ఉంటాం

★ యూనివర్సిటిలో రాజకీయ జోక్యాన్ని సహించం ★ విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి
★ విద్యారంగానికి నిధులు కేటాయింపులు పెంచాలి ★ టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

ముథోల్,ప్రభాతవార్త


మాట్లాడుతన్న ప్రొఫెసర్ కోదండరాం

బాసర ట్రిపుల్ఐటి విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఉంటామని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం ముథోల్లోని ఐబి చైరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఎదుట నియోజకవర్గ టీజేఎస్ ఇంచార్జి సర్దార్ వినోద్ కుమార్ చేపట్టిన సమర దీక్ష శిబిరానికి సందర్శించి మాట్లాడారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా సందర్శించడానికి వచ్చే ప్రతిపక్ష నాయకులు, పోషకులను అరెస్టు చేయడం తగదన్నారు. ట్రిపుల్ఐటీ మెస్ కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు కళాశాలలో చేరే సమయంలో చేసే ఇన్సూరెన్స్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. యూనివర్సిటిలోని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాన్యమైన విద్యతక్ష పాటు భోజన వసతి కల్పించాన్నారు. పురుగులున్న అన్నాన్ని తిని విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని వివరించారు. కళాశాలలో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు రెగ్యూలరన వీసిని నియమించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఎన్నో కలలుకని ట్రిపుల్ఐటిలో చేరే విద్యార్థులకు సైన వసతులు లేక ఆందోళన బాట పట్టడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతుభుత్వంపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సైతం విద్య వ్యవస్థపై నిర్లక్ష్య ధోరణి విడనాడి వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లోని సమస్యలను తెలుసుకొని త్వరలోనే హైదరాబాద్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. అదే విధంగా గురుకుల పాఠశాలలో సైతం నెలకొన్న సమస్యలపై పోరాడుతామని స్పష్టం చేశారు. సమస్యలపై పోరాడితేనే పరిష్కారం అవుతాయని అన్నారు. అదే విధంగా వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. వీఆర్ఏలకు తెలంగాణ జన సమితి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని వివరించారు. ట్రిపుల్ ఐటిలో రాజకీయ నాయకుల జోక్యం తగ్గించి విద్యార్థులకు అన్ని రకాల వసతుల కల్పించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. సమర దీక్షతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్ను ప్రత్యేక్షంగా అభినందించారు. చనిపోయిన విద్యార్థికుటుంబానికి ప్రభుత్వం కోటి ఎక్స్గ్రేషియా మంజూరు చేయడంతో పాటు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి మందులకు రావాలని అన్నారు. భావి భారత పౌరులుగా ఎదుగుతున్న సమయంలోనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం కలిచి వేసిందని పేర్కొన్నారు. ఆతన్మత్యలు సమస్యలను పరిష్కారం కావని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉపాద్యాయులు లేక విద్య వ్యవస్థ కుటుంపడుతుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలపై చూపుతున్న ప్రేమ భ్రుత్వ విద్య సంస్థలపై చూపితే నిరుపేద విద్యార్థులకు ఉన్న విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. విద్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు తమ విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. విద్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు తమ వంతుగా పోరాడుతామని వివరించారు. సమర దీక్షకు బీజేపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకండి రమాదేవి, ముథోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ సైతం సంఘీభావం తెలిపారు. అలాగే వీఆర్ఏల సంఘం సభ్యులు సైతం మద్దతు తెతలిపారు. వీఆర్ఏ సంఘం సభ్యులు ప్రొఫెసర్ కోదండరాంకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రైతు విభాగం అధ్యక్షుడు మోహన్రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్కుమార్, ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్షుడు రామలక్ష్మణ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న వీఆర్ఏలు

## నవరాత్రుల ఉత్సవాలను ప్రశాతంగా జరుపుకోవాలి

### – సీఐ వినోద్రెడ్డి

లోకేశ్వరం,ప్రభాతవార్త

గణేష్ చవితి సందర్భంగా మండల నిర్వాహకులు తూచ తప్పకుండా నిబంధనలు పాటించాల్సి ఉంటుందని సీఐ వినోద్రెడ్డి తెలిపారు. లోకేశ్వరం మండలంలోని బామ్మని(కె) గ్రామలంఓ ఎస్పీ ప్రవీణ్ఖుమార్ ఆదేశాల మేరకు భైంసా ఏఎస్పి వినోద్కుమార్ ఆధ్వర్యంలో ముథోల్ సీఐ వినోద్రెడ్డి శుక్రవారం రోజున మ ండల నిర్వాహకులతో ప్రత్యేక పీస్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు డీజేలు వాడటం పూర్తిగా నిషేదమని 700 వాట్స్ కలిగిన రెండు సౌండ్బాక్స్లకు మాత్రమే అనుమతి ఉందని ఒకవేళ ఎరవైనా నిబంధనలను అతిక్రమించి ఏమైనా అవాంచనీయ సంఘటనలు జరిగనిట్లుయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సూచించారు. అనంతరం బిలోలి గ్రామంలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి గ్రామస్థులను అభినందించారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక్కో నిఘానేత్రం వంద మంది పోలీసుల నిఘాతో సమానమని తదర్వాఆ నేరాలను అదుపులోకి రావడం సులభతరమని ,తదితర విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికుమార్, వీడిసి సభ్యులు గ్రామస్థులు, యువకులు, కానిస్టేబుల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ అజయ్బాబు

## స్వప్న సూపర్స్పెషాలిటి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

పెంబి, ప్రభాతవార్త

పెంబి మండలంలోని పెంబి,మందపెల్లి గ్రామంలో కేజీబివి పాఠశాలలో శుక్రవారం నిర్మల్ స్వప్న సూపర్ స్పెషాలిటి ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు ఉచిత మెడికల్ శిబిరం నిర్వహించి మందులను పంపిణి చేశారు. శుక్రవారం పెంబి మండల కేంద్రంలో వారసంత ఉండడంతో గిరిజన ప్రజలు మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు వైద్యుల బృందం పరిశీలించి ఉచితంగా మందులను అందజేశారు. స్వప్న ఆసుపత్రి వారు చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. ఖానాపూర్ సీఐ అజయ్బాబు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగారెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు సల్ల నరేందర్రెడ్డి, ఎంపిటిసి రామారావు, మాజీ ఎంపిటిసి ఆరె రాజేందర్, కోఆప్షన్ మెంబర్ మతిన్, సొన్న రాజేందర్, వైద్య బృందం స్వప్న, శశికాంత్,శ్రావన్, ప్రశాంత్, పూజ, తదితరులు పాల్గొన్నారు.




## న్యాయం చేయండి..

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండల కేంద్రానికి చెందిన అహ్మెద్ అనే వ్యక్తి పాన్ కార్డులో పేరు షేక్ హైమద్, తండ్రి పేరు ఇక్కుమతుల్లా, పుట్టిన రోజు కూడా తప్పు పడింది. ప్రభుత్వం నుంచి ఏవైనా వచ్చేవి గాని బ్యాంక్ల్లో , ఆయా కార్యాలయాల్లో ప్రతిసారి సమస్యగా మారిందని, దీన్ని సరిదిద్దుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాలలో వినతిలను కూడా అందజేశానని ఏం చేసినా రెండు సంవత్సరాల నుంచి కాకపోవడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒరిజినల్ పేరు ఆధార్ కార్డులో టెన్త్ మెమోలో ఉన్న విధంగా నా పేరు అహ్మెడ్ తన తండ్రి పేరు రహమతుల్లా పుట్టిన రోజు తేదీ 20-6-1985 ఇలా సరైన విధంగా మార్చాలని కోరుతున్నారు.



## కిసాన్ సేవ కేంద్రం రాజీవ్ గాంధీ పిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

లక్షెట్టిపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్లో గల కిసాన్ సేవాకేంద్రం రాజీవ్గాంధీ ఫిల్గింగ్ స్టేషన్ (పెట్రోల్ పంప్) శుక్రవారం ఉదయం శానస సభ్యులు దివాకర్రావు ప్రారంభిచంఆరు. ఈ కార్యక్రమంలో నడిపల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విజిత్బాబు, మున్సిపల్ నలమాస్ కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ సంధ్య-జగన్మోహన్రెడ్డి, కౌన్సిలర్ సురేష్ నాయక్, కోఆప్షన్ సభ్యులు నూనె ప్రవీణ్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష/డు పాదం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు గడ్డం వికాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగల భయంతో గస్తీ కాస్తున్న గ్రామస్థులు

లోకేశ్వరం,ప్రభాతవార్త

అంతరాష్ట్ర దొంగలు రక రకాల వేశాధరణతో దొంగతనాలు, కిడ్నాపులకు పాల్పడుతున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తాకథనాల నేపథ్యంలో పుస్పూర్ గ్రామంలో గ్రామస్థులంతా రోజు వారిగా గస్తీ కాస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటి వారు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో ఉదయం వేళలో ముష్కరరులు ఇతర రాష్ట్రాల జిల్లాల నుండి బిక్షాటన, చెత్తను ఏరుకోవడం రకరకాల దేవుళ్లపేర్లతో వేషధారణలో సంచరించి తాళం వేసి ఉన్న ఇళ్లను, రక్షణ లేని ఇళ్లను అదునుగా భావించి దొంగతనానికి టార్గెట్ చేసి నగదు, నగలను అపహరించుకుపోయినట్లు ఆయా గ్రామాలలో రాత్రి వేళల్లో నిర్వహిస్తున్నట్లు వస్తున్న సమాచారం మేరకు తమ వంతుగా తమ గ్రామాన్ని దొంగల నుండి రక్షించుకోవడానికి వంతుల వారిగా రాత్రి రెక్కీ నిర్వహిస్తున్నారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఎంపిటిసి లింగాల నర్సవ్వ, మక్కాజి, సోషన్ మీడియా అధ్యక్షుడు బండి ప్రశాంత్, గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి..

**- 2022-23 ఆర్థిక సంవత్సర రుణ లక్ష్యం 4 వేల 295 కోట్ల రూపాయలు - జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త

బ్యాంకర్లకు కేటాయించిన నిర్ధేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేసే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి మహిపాల్ రెడ్డితో కలిసి బ్యాంకుల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా ఆర్థిక రుణ ప్రణాళికలో స్వల్పకాలిక రుణాలు 1 వేయి 951 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 952 కోట్ల రూపాయలు, సూక్ష్మ, చిన్న, మద్య తరహా రుణాలు 687 కోట్ల రూపాయలు, వ్యవసాయ రుణాలకు 3 వేల 996 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించగా ప్రాధాన్యేతర రంగాలకు 299 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం 4 వేల 295 కోట్ల రూపాయలు రుణాలను లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. 8 వేల 333 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకకు గాను 358 కోట్ల రూపాయలు, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ లక్ష్యం 60 యూనిట్లు లక్ష్యంగా ఆయా బ్యాంఉల వారిగా నిర్ధేశించడం జరిగిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో సి.డి. రేషియో 84,95 శాతంగా ఉందని, ఖరీఫ్ సీజన్లో పంట రుణాల లక్ష్యం 853 కోట్ల రూపాయలు కాగా 37.15 శాతంతో 316 కోట్ల రూపాయలు, వ్యవసాయ ధీర్ఘకాలిక రుణాల లక్ష్యం 805 కోట్ల రూపాయలకు గాను 103 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ,చిన్న, మద్య తరహా పరిశ్రమలకు అందించే రుణ సదుపాయం వార్షిక లక్ష్యం 686 కోట్ల రూపాయలు కాగా ఇప్పటి వరకు 97 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యత రంగాల అభివృద్ధికి అందించే రుణ వార్షిక లక్ష్యం 3 వేల 996 కోట్ల రూపాయలకు గాను 630 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, ప్రాధాన్యేతర రంగాల రుణ వార్షిక లక్ష్యం 520 కోట్ల రూపాయలకు గాను 57.4 శాతంతో 299 కోట్ల రూపాయల రుణాలు అందిచండం జరిగిందని తెలిపారు. 9 వేల 374 స్వయం సహాయక సంఘాలకు అందించే వార్షిక రుణ లక్ష్యం 421 కోట్ల రూపాయలు కాగా 2 వేల 876 సంఘాలకు 161 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ముద్ర రుణ సదుపాయం క్రింద 1 వేయి 413 మంది లబ్దిదారులకు 22.74 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 యూనిట్ల లక్ష్యంకు గాను 35 యూనిట్లకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్.సి కార్పోరేషన్ పథకంలో భాగంగా 2016-17, 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను 122 మంది లబ్దిదారులకు సంబందించి గ్రౌండింగ్ చేయవలసి ఉందని, జిల్లాలో ఎస్.పి.ఎ క్రింద 118 కోట్ల రూపాయలు వసూలు చేయవలసి ఉందని, ఎస్.టి. కార్పోరేషన్ రుణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలని, సంబంధిత అధికారులు ఆ దిశగా దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వం రైతులు, వ్యాపారస్తులు, పి.ఎం.ఈ.జి.పి., ఎస్.సి, ఎస్.టి. కార్పోరేషన్లతో పాటు కేంనరద ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధ అధికారి బి. శేషాద్రి ఆర్.బి.ఐ. ఎ.జి.ఎం రాజేంద్రప్రసాద్ డి.డి.ఎం. తేజ్ రెడ్డి, ఆర్.ఎస్.ఈ.ఏ.టి. ఊట్నూర్ సంచాలకులు కె. లక్ష్మణ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ వంశీకృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మురళీమనోహర్ రావు, యు.బి.ఐ మేనేజర్ గౌతమ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ సాగర్ రావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రెయినీ కలెక్టర్‌గా పి. గౌతమి

మంచిర్యాల, ప్రభాతవార్త



జిల్లాలో ట్రెయినీ కలెక్టర్‌గా నియమితులైన పి. గౌతమి శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బాద్యతలు స్వీకరించారు. 2020-21 బ్యాచ్‌కు చెందిన పి. గౌతమి మంచిర్యాల జిల్లాకు కేటాయించగా బాధ్యతలు తీసుకున్నారు.

## ఉపాధ్యాయులు తమ హాజరును లైవ్ లోకేషన్ విధానంలో షేర్ చేయాలి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రతీరోజు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ ఆన్‌లైన్‌లో తమ హాజరును లైవ్ లొకేషన్ ద్వారా తప్పకుండా పాఠశాల నుండి పాఠశాల ప్రారంభ సమయంలోపు షేర్ చేయాలని జిల్లా పాలనాధికారి తెలిపారు. శుక్రవారం జిల్లా పాలనాధికారి తన ఛాంబర్ నుండి లైవ్ లొకేషన్ విధానంలో ఉపాధ్యాయుల హాజరును కలెక్టర్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి బాసర, భైంసా, సోన్, లోకేశ్వరం, కడెం, దస్తురాబాద్ మండలాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు వీడియో కాల్‌చేసి వారితో మాట్లాడారు. అక్కడి పాఠశాల పరిసరాలను సిబ్బంది గదిని, తరగతి గదులను వీడియో ద్వారా పర్యవేక్షించారు. అలాగే సోన్ మండలంలోని మాధాపూర్ పాఠశాలలో జరుగుతున్న సీజనల్ వ్యాధులు, ఆరోగ్య శిభిరం గురించి, అక్కడి ప్రధానోపాధ్యాయులకు వీడియోకాల్ చేసి వీడియో ద్వారా పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ముఖాముచగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, మధ్యాహ్న భోజనం, వంట వివరాలను రుచి చూడడం, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, ఆరోగ్య శిభిరాల నిర్వహణ వివరాలు, పరిసరాల పరిశుభ్రత, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులు, మొదలైన విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల స్పందనను, లైవ్ లొకేషన్ వివరాలను గమనించి సంతప్తి వ్యక్తం చేశారు. ప్రతీరోజు ఇదేవిధంగా పర్యవేక్షణ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీంధర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు భోజన్న, సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్‌కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అనాదాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

ఆదిలాబాద్, ప్రభాతవార్త



ఆదిలాబాద్ కేఆర్‌కే కాలనీలోని అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్బంగా అన్నదాన కార్యక్రమం జిల్లా మెగా ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడే కేక్ కట్ చేసి అభిమాన హీరోకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో చేపట్టారు. మెగాస్టార్ పవర్‌స్టా బర్త్‌డే పురస్కరించుకొని రక్తదానం చేశామని జిల్లా మెగా ఫ్యామిలీ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కార్తీక్ పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సత్రంలో గణపతి పూజ

కాగజ్‌నగర్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రంలో మఘా గణపతి నవరాత్రుల సందర్బంగా మొదటి శుక్రవారం గణపతి పూజ, లలితా సహస్రనామ పారాయణం, మహిళలు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి హారతిచ్చి తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి,ఈస్‌గాం శివమల్లన్న ఆలయ చైర్మన్ రాజేశ్వర్‌రావు, బ్రహ్మకుమారి ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

పట్టణంలోని విజేత ఆసుపత్రిలో శుక్రవారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్బంగా పవన్‌కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ విద్యాసాగర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 30మంది రక్తదానం చేసినట్లు వారు తెలిపారు. అంతకు ముందు కేక్‌కట్ చేసి పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం డాక్టర్ విద్యాసాగర్‌ను శాలువాతో సన్మానించారు. వినేష్ రెడ్డి, పోతుల ప్రవీణ్, అల్లూరి సాయిరామ్, డోంగ్రి సంతోష్ (డాన్స్‌మాస్టర్), ప్రభాకర్, శెట్టి రాజేష్, మనీష్, అచల్‌తేజ్, శేఖర్, అంజి, నిరాజ్, ప్రేరణ, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## తెలంగాణ బి.ఇ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

**– జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ బి.సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-3, 4 తో పాటు డి.ఎస్.సి, గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగుల కొరకు సిద్దమవుతున్న వారికి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ బి.సి స్టడీ సర్కిల్, హైదరాబాద్ ద్వారా రాష్ట్రంలో ఈ నెల 10వ తేదీ నుండి నూతనంగా ప్రారంభించబడే 50 బిసి స్టడీ సర్కిళ్ళ నందు శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, అర్హత గల అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 9వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారిగా జి. సత్యం బాధ్యతలు స్వీకరణ

మంచిర్యాల, ప్రభాతవార్త

జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారిగా జి. సత్యం శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూర్తి అధనపు బాధ్యతలు స్వీకరించారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్బంగా రక్తదాన శిబిరం



మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో నల్లతీగల మహేష్‌కుమార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో గలా రెడ్ క్రాస్ బ్లెడ్ బ్యాంక్‌లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండి. తాజ్ తెలంగాణ చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస చిరంజీవి యువత మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు ముక్త శ్రీనివాస్, హాజరైనారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో అభిమానులు అధిక సంఖ్యలో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చందూరి మహేందర్, జిల్లా కోశాధికారి పడల రవీందర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్‌కుమార్ నూనె రమేష్, కాదాసి లక్ష్మణ్, జనగామ దినేష్, కుప్పు నాగరాజు, కర్రు శంకర్, మజీద్, షఫీ, సుధాకర్, రఫీక్,నాగరాజు, మధు, సాయి, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో భాగంగా తరగతి గదుల శుభ్రత

మంచిర్యాల, ప్రభాతవార్త



స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాలను పురస్కరించుకొని సచ్చిపోకూడ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం పాఠశాలలో స్వచ్ఛత అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరతి గదులను, తలుపులను, ఫ్యాన్స్, టాయిలెట్స్, వంటగది, శుభ్రం చేశారు. పనికి రాని వ్యర్థాలను తొలగించారు. కోవిడ్ నిబంధనలపై విద్యార్థులకు స్వచ్ఛత ట్రైనర్ గుండేటి యోగేశ్వర్, గ్రీన్ టీచర్ శ్రీనివాస వర్మ, పి.డి. రేని రాజయ్య అవగాహన కలిగించారని మాడుగుల దుర్గయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు చిన్న, సన్నకారు పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని నెలకు రూ. 15 వేల నుండి రూ. 20 వేల వరకు సంపాధించాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని మహిళలు



భరోసా కల్పించారు. పేదరికం నిర్మూళన మహిళా సంఘాలతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. బడిఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలకు పంపాలే తప్పా పనుల్లోకి వెళ్లనివ్వకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎల్‌డియం హన్మంతు, డీపీయం ఐబి యాదగిరి, బీపియం ఫైనాన్స్ సారయ్య, ఏపియం శ్రీనివాస్, టిఓటిలు మహిత, రాజ్‌కుమార్, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## సింగరేణి పరీక్షలకు ప్రత్యేక బస్సులు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

సింగరేణి జూనియర్ అసిస్టెంట్ పరీక్ష కోసం ఆసిఫాబాద్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం సుగుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఈ పరీక్ష జరగనున్న నేపథ్యంలో బస్సు సీట్లను రిజర్వేషన్ చేయడం కోసం ఆన్‌లైన్‌లో సదుపాయం కల్పించామని తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటలకు ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్‌కు, 4.30కు కాగజ్‌నగర్ నుండి ఆదిలాబాద్‌కు వెళ్లే బస్సులు నడపడం జరుగుతుందని పరీక్ష రాసే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డిటిడబ్ల్యూఓ

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలను డిటీబ్ల్యూఓ మణెమ్మ, ఏటిడిఓ కమర్ హుస్సేన్‌లు శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మినరల్ ప్లాంట్‌ను వీలైనంత త్వరగా మరమ్మతులు చేయించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పిల్లలు అనారోగ్య బారిన పడినట్లయితే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అక్రమ కలప పట్టివేత

కెరమెరి,ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకున్నట్లు ఫారెస్టు రేంజ్ అధికారి మజరోద్దీన్ తెలిపారు. గురువారం రాత్రి విధుల్లో భాగంగా సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సుమారు అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఊట్నూర్ వైపు నుండి ఆసిఫాబాద్ వైపుకు వెళ్తున్న ఆటోను ఆపగా ఆటో ఆపకపోగ తిరిగి కెరమెరి వైపు మళ్లిండంతో తన వాహనంతో ఆటోను వెంబడించి సుల్తాన్‌గూడ గ్రామం వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఆటోను రేంజ్ కార్యాలయానికి తరలించి కలపను స్వాధీనపర్చుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటి ఆర్ఓ జ్ఞానేశ్వర్,సిబ్బంది పాల్గొన్నారు.



అక్రమ కలపను పట్టుకున్న ఎఫ్ఆర్ఓ, అటవీ సిబ్బంది



## సామాన్యుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

* జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి
* లబ్ధిదారులకు పింఛన్ కార్డుల పంపిణి

జైనూర్,ప్రభాతవార్త

సామాన్యుల అభివృద్ధ్యే ప్రభుత్వ లక్ష్యమని జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో నూతనంగా మంజూరైన 125 మంది లబ్ధిదారులకు పింఛన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వరాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ సామాన్యుల అభ్యున్నతికి పాటు పడుతున్నారన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఆదుకునేందుకు పింఛన్‌లు మంజూరు చేసి ఆందుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతు, సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఎకరానికి రూ. 10వేలు రైతుబంధు పథకం కింద అందిస్తునే ప్రమాదవశాత్తు మృతి చెందిన అన్నదాతల కుటుంబాలను ఆదుకునేందుకు రైతుభీమా అందిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తు ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, ఎంపిపి కుమ్ర తిరుమల, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్; మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, టీఆర్ఎస్ ఎస్సి సెల్ జిల్లా నాయకుడు జాడి రవీందర్, ఎంపిటిసిలు భగవంత్‌రావు, జుగాదిరావు, రుచయాభి, బిబినూర్, నాయకులు మెస్రం అంబాజిరావు, అహ్మద్‌ఖాన్, అజ్జులాల, షేక్ అబ్బు, తదితరులు ఉన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు విడుదల

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు విడదలయ్యాయి. రూ.1కోటి 50లక్షలు వైద్యారోగ్య శాఖ నుంచి మంజురు కావడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఇది రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావులకు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



## పూజలందుకుంటున్న ఆదిదేవుడు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ఆదిదేవుడు గణపయ్య సంబరాలు బుధవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి.దీంతో జిల్లా కేంద్రం ఆధ్యాత్మిక శోభతో విరజిల్లుతోంది. ఆసిఫాబాద్ పట్టణంలోని వాడ వాడలో ఏర్పాటు చేసిన గణేశుడి మండపాలను ఆకర్శనీయంగా అలంకరించి గణపయ్యలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పట్టణంలోని సాయినివాడలో నెలకొల్పిన శివసాయి గణేష్ మండపం వద్ద అర్చకుడు పూర్ణచందర్ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్ణ ప్రసాదానాలు అందజేశారు. అదే విధంగా సాయంత్రం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణం పఠించారు.

## కొత్తగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డుల పంపిణి

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి రైతువేదికలో శుక్రవారం రోజున ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన కొత్త పెన్షన్ కార్డులను, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన వారందరికి పెన్షన్ అందిస్తామని సీఎం చెప్పిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఆసరా పెన్షన్‌లు అందిస్తామని ఈ నూతన పింఛన్‌లు వచ్చేనెల నుండి లబ్ధిదారుల ఖాతాల్లో జమకానున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవని, కేసిఆర్ రైతు బాంధవుడని పేర్కొన్నారు. మండలానికి చెందిన 353 పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రఘునాథ్‌రావు,ఎంపీడిఓ గంగాసింగ్, ఎంపీపీ జాజిమొగ్గ సుజాత, జడ్పిటిసి సముద్రాల సరిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి, దహెగాం జడ్పిటిసి రామారావు, సర్పంచ్‌లు ఉపాసి సంజీవ్, టీఆర్ఎస్ నాయకులు సాజీద్, బండన్న, శ్రీనివాస్, చలం, తదితరులు పాల్గొన్నారు.



కార్డులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# గ్రామ పంచాయితి కార్మికుల వేతనాలు పెంచాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

గ్రామ పంచాయితి కార్మికుల వేతనాలు పెంచాలని తెలంగాణ గ్రామ పంచాయితి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితి కార్మికులు, సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయితి ఉద్యోగుల అనేక సంవత్సరాలుగా గ్రామ పంచాయితిలలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.




ప్రభుత్వం ప్రతి నిత్యం అనేక కార్యక్రమాలలో గ్రామలలో పారిశుద్ధ్య పనులతో సహా అన్ని పనులు చేయడం జరుగుతుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇచ్చి పదోన్నతి కల్పించాలని అన్నారు. 51జీవో సవరణ చేయా లని, మల్టిపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. ఎక్స్‌గ్రేడే పెరిట 2లక్షల రుపాయలు ఇన్సూరెన్స్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్ గౌడ్, కృష్ణ వేణి, ఎండి షాదుల్ల నాగరాజు, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కమలం నేతల మాటలకు టిఆర్ఎస్ ప్రభుత్వం భయపడదు

**- బాధ్యతారహితంగా మాట్లాడుతున్న నిర్మలా సీతారామన్**

**- ఎమ్మెల్సీ కవితపై అసత్యపు ఆరోపణలు ఖండించిన ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ప్రజలు మెచ్చిన మహానేతగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కమలం నేతల కుటీల మాటలకు టిఆర్ఎస్ ప్రభుత్వం భయపడేది లేదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నొక్కి చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వానికి ఇన్నాళ్లుగా అద్భుతమైన ప్రాజెక్ట్‌గా కనిపించిన కాళేశ్వరం ఇప్పుడు విఫల ప్రాజెక్ట్ ఎలా అయిపోయిందో కేంద్రం, బిజెపి సమాధానం చెప్పాలని అన్నారు. రాజ్యసభ, లోక్ సభ, నీతి ఆయోగ్ వంటి రాజ్యాంగ సభల్లో ఒక మాట... రాజకీయానికి ఇంకో మాటని బిజెపి ద్వంద్వ నీతికి ఇంతకంటే నిదర్శనం ఏమున్నదని ప్రశ్నించారు. నిర్మలా సీతారామన్ చాలా బాధ్యతారాహిత్యంతో మాట్లాడారని, ఆమె వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బిజెపి సర్కారు కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలను, పిఎస్‌యూల అమ్మకానికి తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు. బిజెపి సర్కారు కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలను, పిఎస్ యూల అమ్మకాన్ని సిఎం కెసిఆర్ అడుగడుగునా నిలదీస్తున్నారన్నారు. కేంద్ర నిజ స్వరూపాన్ని ఎండగడుతున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని వరదలు వచ్చాయని మొన్న గోదావరిలో వచ్చిన వరదలు ప్రకృతి వైపరీత్యం అన్నారు. ఎమ్మెల్సీ కవితపై కుట్రలు పన్నుతున్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు చేస్తూ మోడీ జేబు సంస్థ ఇడి, సిబిఐ విచారణ చేయుస్తూ దేశ నాయకులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు.



కేంద్రప్రభుత్వం కన్ను తెలంగాణ రాష్ట్రంపై పడిందని అన్నారు. 8 ఏళ్ల కెసిఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతీ ముకంలో ఆనందమే లక్ష్యంగా పాలన సాగుతుందని అన్నారు. ఈవిలేకరుల సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ల సాగంటి శంకర్, దొంత శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, టిఆర్ఎస్ నాయకులు పిటి. స్వామి, తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, అచ్చ వేణు, నారాయణ దాసు మారుతి, జాహిద్ పాషా, పిల్లి రమేష్, కలువల సంజీవ్ తదితరులున్నారు.

# వైస్ఆర్ పాలన ప్రజలకు స్వర్ణయుగం

జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :

వైస్ఆర్ పాలన ప్రజలకు స్వర్ణయుగం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిర భవనంలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పట్టభద్రల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఆద్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైస్ఆర్ చేపట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచా యన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్‌రెడ్డితో తన ఎనలేని అనుభందం ఉందని అన్నారు. జగిత్యాలను అభివృద్ధి పథంలో నడపడంలో వైయస్సార్ ఎంతో సహకరించారని ఆయన సేవలను గుర్తు చేశారు. జగిత్యాల జిల్లాలో మహిళ డిగ్రీ కళాశాల, జెఎన్టీ ఇంజనీరింగ్ కాలేజి, పశువైద్య కళాశాల, వ్యవసాయ కళాశాలలు తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్‌దే అని అన్నారు. రైతులకు భారం కాకూడదని విద్యుత్ బకాయిలు మాఫీ చేశారని, కల్లాల ముందు ధాన్యం కొనుగోలు చేసిన ఘనత వైస్ఆర్‌దే అని , రైతులకు ఏకమొత్తంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేశారని, పంట రుణాలు చెల్లించిన రైతులకు ప్రోత్సహం కింద ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు నగదు చెల్లించారని గుర్తు చేశారు. నిరుపేదలందరికి కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిల్లో ఉచిత వైద్యం అందించిన వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రోడ్డుపై ప్రమాదం జరిగితే ఎవరు పట్టించుకోని కాలంలో 108 ప్రవేశపెట్టి బాదితుల ప్రాణాలను కాపాడిన దేవుడు వైఎస్సార్. భారతరాజ్యాంగంలో డా. బి. ఆర్ అంబేద్కర్ పేర్కొన్నట్లుగా విద్యవిదానాన్ని పూర్తిస్థాయిలో నిరుపేదలందరికి వైఎస్సార్ అందించారని అన్నారు. ముస్లింలకు వైస్ఆర్ అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్లు మతం పేరిట రద్దు చేయాలని కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ మాడల్ లో పథకాలను ప్రవేశపెడుతామని జీవన్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలను సీఎం కెసిఆర్ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 104 పథకాన్ని రద్దు చేశారని మిషన్ భగీరథతో వేలాది కోట్లు వృదా అయ్యాయని విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఉన్నత విద్యను నిరుపేద విద్యార్థులకు అందించారు. ఆరోగ్యశ్రీతో ప్రతి నిరు పేదకు భరోసా నిచ్చారని, 108తో ప్రమాదాలలో ఉన్నవారిని కాపాడారని అన్నారు. ఆయన ఆశయాలను అమలు చేయడం ప్రతి కార్యకర్త భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అద్యక్షురాలు విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి, పిసిసి సభ్యులు గిరి, నాగభూషణం, పట్టణ అద్యక్షులు కొత్త మోహన్, బతికెపల్లి సర్పంచ్ శోభరాణి, స్వామి, బింగి సుమ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు గుండ మధు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

**వైస్ఆర్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి**
**ఫీజు రీయింబర్స్‌మెంట్ నిరుపేదలకు ఉన్నత విద్య**
**ఘనంగా వైస్ఆర్ వర్ధంతి**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



## దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమం అమలు పరచారాని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని 26వార్డులలో పలు పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మరియు 16మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో 26వార్డులకు కలిపి ఒక వెయ్యి43మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరయ్యాయని అందులో వృద్ధులు 659మంది, వితంతువులు 85మంది, వికలాంగులు 43మంది, గీతాకార్మికులు, చేనేత కార్మికులు 61మంది, బీడి కార్మికులు 134మంది, ఒంటరి మహిళలు 53మందికి మంజూరయ్యాయని తెలిపారు. నూతన పెన్షన్‌లో అమలులో తమ పేరు రాని వారు నిరాశ పడవలసిన అవసరం లేదని ఈనెల 5లోగా నూతన దరఖాస్తు ఫారం తీసుకుని మున్సిపల్ కార్యాలయంలోగాని, సంబంధిత వార్డు కౌన్సిలర్‌కు గాని ఇవ్వాలని తెలిపారు. పేదలను ఆసరా పెన్షన్ ద్వారా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రవేశపెట్టి 200పెన్షన్ రెండు వేల వరకు, వికలాంగులకు రూ. 3వేల వరకు పెంచినట్లు తెలిపారు. ఇట్టి సంక్షేమ పథకాలను ప్రజలు గమనించి టిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను, ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబా లను, ప్రమాద బాధి తులను రామ గుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ శుక్రవారం పరా మర్శి ంచారు. అనారోగ్యంతో బాధ పడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజన్నను ఎమ్మెల్యే పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పాత్రికేయులు తిరుపతి తల్లిదండ్రులను ఎమ్మెల్యే పరామర్శించారు. పాలకుర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన పికిలింక శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పుట్టభూమయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కుక్కలగుడూర్‌లో ఇటీవల మృతి చెందిన పున భూమయ్య, బోగిరి నారాయణ, మేడం మల్లయ్య కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు దుర్గం జగన్, ఎంపిటిసి దుర్గం కుమార్, నాయకులు తంగెడ అనిల్ రావు, ఇంజపురి నవీన్, మాదాసు అరవింద్, రాయమల్లు తదితరులున్నారు.

## పద్మనాయక గణేష్ మండపంలో కుంకుమ పూజ

జగిత్యాల టౌన్ ,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీమాన్ నంబి వేణుగోపాల్ కౌశిక్ వారిచే నిర్వహించిన ఈ కుంకుమ పూజలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనగా వారిచే కుంకుమ పూజలు నిర్వహించారు. పద్మనాయక కళ్యాణమండపంలో వెల్మ సంక్షేమ సంఘం వినాయకుడిని మున్సిపల్ చైర్‌పర్సన్ డా. భోగ శ్రావణి దర్శించుకొని కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మ సంఘ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, ఆనందరావు, ఉపాధ్యాక్షులు ముప్పాల జలజ రామచందర్ రావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సుధాకర్ రావు, ఆనందరావు, కౌన్సిలర్స్ వొద్ది శ్రీలత రాంమ్మోహన్, మంగ, శిరీష, మంజుల, పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.